నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం 29, మే 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు

-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

-జిల్లా వ్యవసాయాధికారులు, విత్తన డీలర్లతో సమావేశం




2 లో..

# జూన్ 5 నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల




2 లో..

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) -జూన్ 5 నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశించారు.మంగళవారం పాల్వంచ, బూర్గంపాడు మండలంలో గల కుట్టు కేంద్రాలను, అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తనిఖీ చేశారు. పాల్వంచ మున్సిపాలిటీ నందు ఏకరూప దుస్తుల తయారీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి నిర్దేశించిన ఏకరూప దుస్తులు, ఇప్పటివరకు పూర్తి అయిన ఏకరూప దుస్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## ఆర్టీఏ చెక్‌పోస్టుపై ఏసిబి అధికారుల మెరుపుదాడి



4 లో..

## 108,102,1962లను తనిఖీ చేసిన ప్రాజెక్టు మేనేజర్



4 లో..

## కొత్త క్రిమినల్ చట్టాలపై జిల్లా పోలీస్ యంత్రాంగానికి శిక్షణా తరగతులు

-సిబ్బంది ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

-కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో శిక్షణా తరగతుల ఏర్పాటు -ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



2 లో..

## ఖాజా మోయినుద్దీన్ సేవలు మరువలేనివి

– కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

– ఖాజా మోయినుద్దీన్ భౌతికకాయాన్ని



2 లో..

చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్) -సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖాజా మోయినుద్దీన్ సేవలు మరువలేనివని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం మండల సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్ (80) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, చంద్రుగొండలోని ఆయన నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయం పై సిపిఐ పార్టీ జెండాను కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 29, మే 2024

# రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు

కొత్తగూడెం క్రైమ్ , సూర్య (మేజర్ న్యూస్)- రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వ్యవసాయాధికారులు, విత్తన డీలర్లతో అయన సమావేశమయ్యారు. ఈ క్రమంలో జిల్లాలో ప్రస్తుతం నకిలీ విత్తనాల ప్రాబల్యం గురించి వ్యవసాయాధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన, ప్రభుత్వంచే గుర్తించబడిన విత్తనాలను మాత్రమే విక్రయించాలని విత్తన డీలర్లకు సూచించారు. జిల్లాలో ఎవరైనా నకిలీ విత్తనాలను, నాసిరకం పురుగుల మందులను అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కష్టపడి కడుపు నింపే రైతులను మోసం చేస్తూ దళారులు కొంతమంది నకిలీ విత్తనాలు సరఫరా చేసి రైతులకు నష్టం వాటిల్లెలా చేస్తున్నారన్నారు. నకిలీ విత్తనాల సరఫరా, నాసిరకం ఎరువుల కొనుగోలు, విక్రయాలపై ఇకపై మరింత కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో పోలీసు,వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తూ పక్కా సమాచారంతో ఎవరైనా నకిలీ విత్తనాల సరఫరా, విక్రయాలు జరిపితే వారిపై దాడులు నిర్వహిస్తామని హెచ్చరించారు.జిల్లాలో రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలను సరఫరా చేసినా, విక్రయించినా సహించేది లేదని,వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అలాగే రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు ధ్రువీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని, వ్యాపారస్తుల నుంచి తీసుకున్న బిల్లులు కూడా జాగ్రత్తగా ఉంచుకోవాలని రైతులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించామని వారి ద్వారా మండలాల వారీగా వ్యవసాయ అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహిస్తామని తెలిపారు. నకిలీ విత్తనాలను పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేశామని తెలిపారు. నకిలీ విత్తనాలను, ఎరువులు, నాసిరకం పురుగుల మందులను ముందుగా గుర్తించి, అడ్డుకోవడం, కట్టడి చేయడం, వారు ఎక్కడి నుండి సరఫరా చేస్తున్నారనే సమాచారాన్ని సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో పోలీసు అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా తక్కువ ధరకు పత్తి విత్తనాలు కానీ ఇంకా ఏమైనా విత్తనాలు కానీ ఇస్తామని మాయమాటలు చెప్పి విక్రయించడానికి వచ్చిన వారి వివరాలను వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. నకిలీ విత్తనాల పట్ల ప్రతి ఒక్క రైతు అప్రమత్తంగా ఉండాలని జిల్లాలో నకిలీ విత్తనాల గురించి ఎటువంటి ముందస్తు సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. విత్తన, ఫర్టిలైజర్ షాప్ ల యజమానులు రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను మాత్రమే విక్రయించాలని తెలిపారు.

## మోడై మిగిలానా...

**-పునర్జన్మకు పర్యవేక్షణ కరువాయే**

**-నా అధికారి ఆదేశిస్తే మళ్లీ జన్మిస్తా...?**



కొత్తగూడెం టౌన్, (సూర్య మేజర్ న్యూస్)- మానవ సంబంధాలు పరస్పరం ఒకరి మీద ఒకరికి ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు వంటి బంధాల నడుమ ప్రతిరోజు, ప్రతిక్షణం ఏదో ఒక ఆత్మీయ అనుబంధంలో మనిషి విహరిస్తూనే ఉంటాడు. ఇదే సృష్టి ధర్మం, సృష్టి




నియమం. కానీ వీటికి భిన్నంగా ప్రకృతి ప్రసాదించిన ప్రతి వాటిపై ప్రేమను, ఆప్యాయతను కలిగి ఉండడం అంత సులువు కాదు. అలాంటి సంబంధాలు కలిగిన వ్యక్తులు కేవలం ప్రకృతి ప్రేమికులు కొంతమంది మాత్రమే మన జీవితంలో తారసపడతారు. అందులో ప్రధముడు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఒకరు. విధి నిర్వహణలో ఎంత తీరిక లేకుండా ఉన్నా, ప్రత్యేకంగా తీరిక చేసుకుని అయినా మొక్కలు నాటడం, సంరక్షించడం, కాసేపు ఆహ్లాదంగా గడపడం వంటివి చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తు న్నారు. పర్యావరణ ప్రేమికుడిగా మన అందరికి సూపరిచితుడే మొక్కలపై ఆయనకు ఉన్నా ఆత్మీయ బంధాన్ని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. గతంలో కొత్తగూడెం, విజయవాడ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఏళ్ల తరబడి మహావృక్షంగా ఎదిగిన రావి చెట్టు తొలగించే కార్యక్రమాన్ని ఆర్ అండ్ బి అధికారులు చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న గతంలో సింగరేణి ఐ.ఆర్.ఎస్ గా ఉన్న బలరాం తొలగించిన రావి చెట్టుకు మళ్లీ జీవం పోయాలన్న దృఢ సంకల్పంతో సింగరేణి ప్రధాన కార్యాలయం హెడ్ ఆఫీస్ ఎదుట తిరిగి మరల పున ప్రతిష్టాపన చేపట్టి మహావృక్షానికి మళ్లీ ప్రాణాన్ని పోశారు. కానీ ప్రస్తుతం దానికి పునర్జన్మ పోసిన పర్యవేక్షణ లోపించడంతో ఎండిన మానుగా మిగిలిపోయింది. డైరెక్టర్-(పా) స్థాయి నుండి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి పట్టించుకునేవారు లేక మహా వృక్షం విలవిలలాడుతున్న పరిస్థితికి వచ్చింది. ప్రకృతి ప్రేమికుడు పెద్ద మనసు చేసుకుని ఆదేశాలిస్తే మళ్లీ జన్మిస్తా అన్నట్లుగా ఆ మహావృక్షం దర్శనమిస్తుంది.

## కొత్త క్రిమినల్ చట్టాలపై జిల్లా పోలీస్ యంత్రాంగానికి శిక్షణా తరగతులు

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)- దేశంలో నేర, న్యాయ వ్యవస్థలో పూర్తిగా మార్పులు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకోనున్న చర్యలలో భాగంగా కొత్తగా రూపొందించబడిన మూడు చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం-2023, ఈ మూడు చట్టాలు 2024 జూలై 1వ తేదీ నుండి అమలులోకి రానున్నాయి. అందువలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి కొత్త చట్టాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా మంగళవారం కొత్తగూడెం సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు, సిబ్బంది కొరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో సింగరేణి ఉమెన్స్ కళాశాల లో ఏర్పాటుచేసిన శిక్షణా తరగతులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, ఈ మూడు చట్టాలు భారత శిక్షా స్మృతి (ఐపిసి)-1860బీ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్పిసి )-1973బీ, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్-1872 లను రీప్లేస్ చేయనున్నాయని అన్నారు. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం, వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగిందని తెలిపారు.ఈ మూడు కొత్త చట్టాలు నేరస్థులకు శిక్ష పడేవిదంగా చేయడం, బాధితులకు న్యాయం అందించడం పైన ఎక్కువ దృష్టి సారిస్తాయని తెలిపారు. సత్వర న్యాయం అందించడం, న్యాయవ్యవస్థ, న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా 'భాధితులకు న్యాయం అందించడం' పై కేంద్రీకృతం చేయబడ్డాయని తెలిపారు. ఈ మూడు కొత్త చట్టాలకు 2023 డిసెంబర్ 21న పార్లమెంట్ ఆమోదం లభించిందని తెలియజేసారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్ 25,2023న సమ్మతిని ఇవ్వడం జరిగిందన్నారు. బాధితుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణ, విచారణను సమర్ధవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా అవసరమైన మెరుగులు దిద్దడం జరిగిందని ఈ సందర్భంగా చెప్పారు. క్రిమినల్ చట్టాలు కాలానుగుణంగా నవీకరించబడ్డాయని అన్నారు. క్రిమినల్ చట్టాల సూక్ష్మ నైపుణ్యాలను, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం, ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల గురించి ఎస్పీ క్లుప్తంగా వివరించారు. తాజా, సవరించిన చట్టాలను అమల్లోకి తీసుకురావడంలో పోలీస్ శాఖ పాత్ర చాలా కీలకమని అన్నారు. కొత్త చట్టాలలో పేర్కొన్న శిక్షలు,నిబంధనల పట్ల జిల్లా పోలీస్ శాఖలో పనిచేసిన అధికారులు, సిబ్బంది అందరికీ ఈ చట్టాల పట్ల శిక్షణ పొందిన అధికారులతో జిల్లా వ్యాప్తంగా దశల వారీగా శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. క్రమశిక్షణతో ఈ శిక్షణా తరగతులను పూర్తిచేసుకుని చట్టాల పైన పూర్తి అవగాహన కలిగియుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ట్రైనీ ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, 1టౌన్ సీఐ కరుణాకర్, 2టౌన్ సీఐ రమేష్, 3టౌన్ సీఐ శివ ప్రసాద్, ఎస్సైలు, తరగతులకు హాజరైన ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఖాజా మోయినుద్దీన్ సేవలు మరువలేనివి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఓ నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయిందన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఈ ప్రాంత రైతులు, కార్మికులు, కర్షకుల, కోసం ఎనలేని పోరాటాలు నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. 1970 - 80 సంవత్సరంలో భూ పోరాటాలు నిర్వహించి నిరుపేదలకు ప్రభుత్వం నుంచి భూములు ఇప్పించడం లో ఆయన చేసిన కృషి అమోఘం అన్నారు. తాను నమ్ముకున్న పార్టీ సిద్ధాంతాల కోసం ఏనాడు కూడా మడమ తిప్పకుండా అతని చివరి శ్వాస వరకు కూడా కమ్యూనిస్టు పార్టీలోనే ఉండి తుది శ్వాస విడిచారన్నారు. వారు భౌతికంగా లేకపోయినా వారి ఆశయాలను నిరంతరం కొనసాగిస్తామన్నారు. అలాగే వారి కుటుంబానికి పార్టీ పరంగా వ్యక్తిగతంగా ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ జడ్పిటిసి కొడగండ్ల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ 1 ధారా వెంకటేశ్వరరావు, గుంపెన సొసైటీ మాజీ చైర్మన్ మేడా మోహన్ రావు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బొర్రా కేశవరావు, జిల్లా సమితి సభ్యులు రామనాథం, సిపిఎం మండల కమిటీ సభ్యులు పెద్దిని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రాయి రాజా, చల్లపల్లి రాజా, సిఐటియు మండల కార్యదర్శి రామడుగు వెంకటాచారి, తదితరులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## ఇల్లందు ఏరియా సమస్యలపై సింగరేణి జీఎం జాన్ ఆనంద్ కలిసిన ఎఐటియుసి బృందం.

ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)- ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ఇల్లందు బ్రాంచ్ ప్రతినిధి బృందం ఇల్లందు సింగరేణి సమస్యలపై స్థానికసింగరేణి జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ను మంగళవారం కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు ఏరియా లో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. జేకేఓసి,కెఓసి, సిహెచ్పి, హస్పిటల్, వర్క షాప్ లొ వున్న సమస్యలపై చర్చించినారు జీఎం సానుకూలంగా స్పందించి త్వరగతిన పూర్తి చేస్తామని హమి ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, క్లర్క్స్ స్టాఫ్ ఇంచార్జి షేక్ ముస్తఫా, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, ఫిట్ కార్యదర్శులు మాషం భూషనమ్, షేక్ చాంద్ పాష, జయరాజ్, ఆజ్మీరా కిషోర్, రంజిత్ కుమార్, ఓరెం శ్రీనివాస్, రామారావు,వివి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 5 నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలి

ఏకరూప దుస్తు ల తయారీ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. పాల్వంచ మండలం సీతారాంపురం ఆవాస కేంద్రం నందు ఏర్పాటుచేసి ఏకరూప దుస్తుల కేంద్రంను పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఏకరూప దుస్తులు ల పూర్తి అయినవి ఇంకా ఎన్ని కావలసి ఉన్నవి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీతానగరం ప్రజలు తాగునీటి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వీడియో పాల్వంచ మరియు ఏఈ మిషన్ భగీరథ సమస్య గురించి అడిగి తెలుసుకుని సత్వరమే పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు.అనంతరం బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులనుకలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యుత్ తీకరణ పనులు ఎందుకు చేపట్టలేదని అధికారులను అడుగగా తమకు అందిన నివేదిక అందు విద్యుదీకరణ పనులు లేనందున చేపట్టలేదని అధికారులు తెలిపారు. అనేకమార్లు టెలికాన్ఫరెన్స్ లు, వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ విద్యుదీకరణ పనులు నివేదిక నందు చేర్చకపోవడం పట్ల ఎంపీడీవో, ఎంఈఓ మండల అసిస్టెంట్ ఇంజనీర్ దీనికి సంబంధించి వివరణ రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కుట్టు కేంద్రం తనిఖీ చేశారు కేవలం 15 శాతం మాత్రమే కుట్టు పని పూర్తి అయిందని అసహనం వ్యక్తం చేశారు. దుస్తుల తయారీ వేగవంతం చేయాలని దానికి అనుగుణంగా టైలర్ లను పెంచుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యా చందన, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి, తాసిల్దారు వివేక్,ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యుగపురుషుడు నందమూరి తారక రామారావు



–ఘనంగా ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – నందమూరి తారకరామారావు ఒక యుగ పురుషుడని పేదల అభ్యున్నతం కోసం పనిచేసిన గొప్ప నాయకుడని తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాసు, అజీమ్ లు అన్నారు. మంగళవారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా భద్రాచలం కూనవరం రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్నికల నిబంధనవలికి అనుగుణంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి భారీ కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సరోజినీ వృద్ధాశ్రమంలో 150 మంది వృద్ధులకు పాలు పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ చేసిన సేవా కార్యక్రమాలు అదేవిధంగా పరిపాలన విధానాలు ప్రజా సంక్షేమ పథకాలు ఎన్టీ రామారావు వచ్చిన తర్వాతే భారతదేశం లో ప్రజా సంక్షేమం అంటే ఏంటో తెలిసిందన్నారు. ప్రతి పేదవాడికి కూడు గుడ్డ నీడ అనే నిదానంతో పార్టీ పెట్టి 9 నెలల లోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చిన నిజమైన నాయకుడు ఎన్టీఆర్ అని స్పష్టం చేశారు. అదేవిధంగా రెండు రూపాయలకే కిలో బియ్యం, సగం రేటుకే జనతా వస్త్రాలు, పేద ప్రజలకు పక్కా ఇల్లు, మహిళలకు ఆస్తిలో సగభాగం దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళలకు పద్మావతి యూనివర్సిటీ బీసీలకు స్థానిక సంస్థల్లో 20 శాతం రిజర్వేషన్లు, దేశంలోనే మొట్టమొదటిసారిగా మైనారిటీలకు మైనార్టీ కార్పొరేషన్ ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అమలు చేసిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ ప్రపంచంలో తెలుగువారు ఉన్నంతవరకు ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ఎన్టీఆర్ ఆలోచనలకు అనుగుణంగా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తెలుగువారు ఉన్నంతకాలం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. జూన్ నాలుగో తారీఖు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం ఆంధ్రాలో ప్రభంజనం సృష్టించి అధికారాన్ని చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడుసు మల్లి జగదీష్, చావ లక్ష్మీనారాయణ, ఎండి అలీమ్ ఖాన్, బాసిన రామకృష్ణ, రామారావు, పరిమి శీను, తెలుగుదేశం పార్టీ నాయకులు కుంచాల రాజారాం, కంభంపాటి సురేష్ కుమార్, కోనేరు రాము, నూతలపాటి దాసయ్య, పోటు వెంకటేశ్వరరావు, బాసిన రామకృష్ణ, రాఘవరావు, దుక్కుపాటి ప్రకాశరావు, శ్రీనివాసరావు, కొడాలి చంటి, రాంబాబు, తాళ్లూరు చిట్టిబాబు, మహిళలు తాతా సీత, కోనేరు గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో తెలుగు బిడ్డలను ఆదరించిన తొలి తెలుగు నేత ఎన్టీఆర్

– టీడీపీ ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జిముద్రగడ వంశీ.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు101వ జయంతి వేడుకలను ఇల్లందు పాత బస్టాండ్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేతలు ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ వంశీ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందావత్ రమేష్ బాబు, టీఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణలు మాట్లాడారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు దేశంలోఎలాంటి గుర్తింపు లేని పరిస్థితిలో టాలీవుడ్ సినీ లెజెండ్రీ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల కష్టాలను చూసి సినీ రంగాన్ని, కోట్లాది రూపాయలను, వదిలిపెట్టి పేద ప్రజలకు అండగా ఉండాలని 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అధికారాన్ని చేపట్టి జాతీయంగా అంతర్జాతీయంగా గుర్తింపు తీసుకువచ్చిన మహానేత అని కొనియాడారు. గతంలో ఏ ప్రభుత్వం తీసుకోరాలేని ప్రవేశపెట్టలేని నూతన సంక్షేమ పథకాలను తీసుకువచ్చి పేద ప్రజలకు ఆరాధ్య దైవం అయ్యాడని పేర్కొన్నారు. క్రమశిక్షణకు పట్టుదలకు మారుపేరుగా నిలిచిన ఎన్టీఆర్ నేటికీ ఏనాటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాడని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగకరమైన పాలన అందించిన నేతగా గుర్తింపు పొందారని తెలిపారు. ఇలాంటి చరిత్ర కలిగినమహా నాయకుని కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇచ్చి గౌరవించాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. దేశంలో పేద ప్రజలు కడుపునిండా తింటూ ధైర్యంగా బ్రతికేందుకు రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ దేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కారు నర్సన్న ,శ్యామ్ తివారీ, బాబు,కొబ్బరి శివ మాటేలా రత్నాకర్, వాసం వినీత్, శ్రీవెద్, కామ ప్రణయ్, ప్రశాంత్ తతిదరులు పాల్గొన్నారు.




# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి వేడుకలు..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ నేత, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి వలి పాషా ఆధ్వర్యంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ దివంగత నేత నాయుడు చెన్నారావు నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డిపాటి సత్యం నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం నాయకులు కృష్ణయ్య (కృష్ణా నర్సరీ), పారేపల్లి భద్రం , హమాలీ సంఘం నాయకుడు భోగి సత్యం,నాయుడు సుబ్బారావు, నాయుడు వీరస్వామి, బంధం శ్రీనివాసరావు, ఊకే కుమారి,కిరణ్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# సూర్యనారాయణ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–పాల్వంచ కో ఆపరేటివ్ సభ్యుడు, మండలం రైతు గంగుల సూర్యనారాయణ రెడ్డి గుండె పోటు తో మరణించారు. మంగళవారం పాల్వంచ మండలంలోని నారాయణరావుపేటలోని ఆయన స్వగృహంలో నిర్వహించిన అంత్యక్రియల్లో డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, నాయకులు గంగుల వెంకటేశ్వరరెడ్డి, కామాచారి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయా భూముల కౌలు బకాయిలు చెల్లించండి

–రైతులకు అవగాహన కార్యక్రమం..

– ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం భూములకు సంబంధించిన సాగు రైతులు బకాయిలు లేకుండా కౌలు చెల్లించాలని ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ కోరారు. తొట్టిపంపు గ్రామంలోని దేవాలయ భూముల బకాయిలు చెల్లించాలని మంగళవారం రైతులకు ఆలయ మేనేజర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ కమిషన్ ఆదేశానుసారం దేవాలయ భూములు కౌలుకు చేస్తున్న రైతులు తప్పనిసరిగా బకాయిలు చెల్లించాలని, బకాయిలు ఉన్నచో సాగు చేయటానికి అనుమతులు ఇవ్వమని తెలిపారు. కౌలు రైతులు బకాయిలు పూర్తిగా చెల్లించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అబ్బాస్, సంపత్, లావణ్య, శ్రీధర్, కృష్ణ, రాంసింగ్, పాశం, రైతులు ఉన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షులు పానుగంటి రామారావు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈక్రమంలో మండల కేంద్రంలోని ఎన్టీఆర్ స్మారక చిహ్నం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు, నాయకులు కొండేటి వెంకన్న, లాకావత్ వెంకటేశ్వర్లు, షేక్ మైబు, గాదే సత్యం, బత్తుల వెంకటేశ్వర్లు, చింతా పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ప్రభుత్వం నుండి 60 శాతం సబ్సిడీతో సరఫరా చేసిన పచ్చిరొట్ట విత్తనాలు (జిలుగులు) అందుబాటులో ఉన్నాయని అశ్వరావుపేట డివిజన్ వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం పేర్కొన్నారు. మండల పరిధిలోని గుంపెన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీలో మంగళవారం ఏడిఏ ఆధ్వర్యంలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చిరొట్ట సాగువలన నేలకు నత్రజని, భాస్వరం, పొటాష్ లతో పాటు సూక్ష్మ పోషకాలు అందుతాయి అన్నారు. ఒక్కొక్క జీలుగు బస్తా 30 కేజీలది రూ 1 వెయ్యి 116 లకు రైతులు అందించడం జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, మండల వ్యవసాయ శాఖ అధికారి జి అనుష, వ్యవసాయ విస్తారణ అధికారులు ప్రశాంత్, సంధ్యారాణి, సొసైటీ సీఈవో సున్నం



# ఘనంగా ఎన్టీఆర్ 101 వ శతజయంతి ఉత్సవం



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ శత జయంతి వేడుకలు పాల్వంచ పట్టణంలో నిర్వహించారు. దీనిలో భాగంగా మంగళవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కళ్యాణం లక్ష్మీపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ తెలుగు రైతు అధ్యక్షుడు కాపా కృష్ణమోహన్ రావు, పార్లమెంటు ఉపాధ్యక్షులు వడ్లమూడి పూర్ణచంద్రరావు,తెలుగుదేశం పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కిలారు నాగేశ్వరరావు హాజరై మీ సేవ సెంటర్ వద్ద ఉన్న ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రభుత్వ పరిపాలన పేదవాడి కోసం అట్టడుగు బడుగు బలహీన వర్గాల కోసం సంక్షేమ పథకాలు ప్రజలకు ఇచ్చిన మహానేత అని కొనియాడారు. టీడీపీ స్థాపించి 9 నెలల్లో అధికారం చేపట్టి నీతి నిజాయితీకి మైలురాయిగా నిలిచి అవినీతికి అక్రమాలకు చోటు లేకుండా కిలో రూ 2 లకే పేదవారికి ఆనాడు ఆకలి కేకలకు రేషన్ బియ్యం అందించి ఆదుకున్న మహనీయుడన్నారు. అంతేకాక మహిళలకు జనతా వస్త్రాలు, కుటుంబంలో మహిళలకు సమాన ఆస్తి హక్కు కల్పించడమే కాక ఇల్లు లేని పేదవారికి మన పాల్వంచ పట్టణంలో బసవతార కాలనీ కుంటి నాగుల గూడెం వేటచెరువు గిరిజన ప్రాంతాల్లో ఆనాడు బెంగళూరు పెంకులు వేసి ఎన్నో ఇంటి నిర్మాణాలు చేపట్టారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన కారణం ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ వర్గాలకు చట్టసభల్లో స్థానం కల్పించి 33% మహిళలకు సైతం రాజకీయాలను వానమాలుగా నేర్పి ప్రజా




ప్రతినిధులు గా తీర్చి దిద్దిన మహా నాయకుడు మహానుభావుడు ఎన్టీ రామారావు ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీకాంత్, చనిమోలి శీను దుర్గారావు, మాజీ సర్పంచ్ కొత్త కృష్ణ, నాగేశ్వరరావు, నాగరాజు, రంగయ్య, ఇటుకల శీను, చెన్నుపాటి రామారావు, సూర్యదేవరా రామారావు,కనగాల బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ ఫాన్స్ అధ్యక్షుడు చంద్ర రవి , కొర్లకుంట రవికుమార్, రాంబాబు, కనగాల అనంత రాములు, ఆటో యూనియన్ నాయకులు కొండలరావు, శ్యాము, చిన్న సారయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# తుళ్లూరి ప్రకాష్ ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టిఆర్ జయంతి వేడుకలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి ఎంపీటీసీ తుళ్లూరి గంగాభవాని**

అశ్వాపురం,సూర్య(మేజర్న్యూస్) – అశ్వాపురం మండల హెడ్ క్వార్టర్లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తుళ్లూరి ప్రకాష్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టిఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తుళ్లూరి ప్రకాష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ పేదల పక్షపాతి అని వారు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ఎంతమంది ముఖ్యమంత్రులు మారిన ఎన్టీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని తెలిపారు. తాలూకాలను రద్దుచేసి ప్రజలకు అందుబాటులో పాలన ఉండాలని ఉద్దేశంతో మండల వ్యవస్థను ప్రవేశపెట్టారని, వెనుక బడిన కులాలకు రిజర్వేషన్లు అమలు చేసి వారి అభివృద్ధికి, మహిళలకు ఆస్తిలో సగభాగం ఇవ్వాలని ఇలా అనేక రకాల హక్కులు కల్పించేలా పాటు పడ్డారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బానోతు సదర్ లాల్,రాయల భాస్కర రావు, ముప్పారపు భాస్కర్,తుళ్లూరి వీరయ్య,సుబ్బారావు, టిడిపి వాసు,హెూం నీడ్స్ నారాయణ,నర్రా సంపత్, డాక్టర్ సాయినాథ్, చెరుకూరి నాగేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టిఏ చెక్పోస్టుపై ఏసిబి అధికారుల మెరుపుదాడి



అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–అశ్వారావుపేట సరిహద్దులో గల ఆర్టిఏ చెక్ పోస్ట్ లో మంగళవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఏసీబీ అధికారులు లారీ డ్రైవర్ రూపంలో చెక్పోస్టు వద్ద ఆగి ఈ సోదాలు చేయడం జరిగింది. ఈ సోదాల్లో అధికారుల లెక్కలకు చెక్ పోస్ట్ లో ఉన్న నగదుకు పొంతనలేని నగదు ఉండటంతో లారీ డ్రైవర్ల వద్ద అధిక వసూళ్లకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. లారీలను బట్టి, బండి చక్రాలను బట్టి డ్రైవర్ల వద్ద రూ.200 నుండి రూ.800 వరకు వసూళ్ళకు చేస్తున్నట్లు ఏసిబి అధికారుల గుర్తించారు. ఈ క్రమంలో డ్రైవర్ల వద్ద నుండి వివరాలు సేకరించారు. అనంతరం లారీ డ్రైవర్ల వద్ద ఏసిబి అధికారులు లిఖితపూర్వకంగా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ క్రమంలో ఖమ్మం ఏసిబి డిఎస్పీ రమేష్ మాట్లాడుతూ సరిహద్దు చెక్పోస్టుపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ప్లానింగ్ ప్రకారం ఇక్కడ దాడులు నిర్వహించామని, ఇక్కడ ప్రైవేట్ వ్యక్తులతో వసూళ్ళకు పాల్పడుతున్నారని, లారీ డ్రైవర్ల వద్ద అన్ని కాగితాలు ఉన్నప్పటికి వారి వద్ద అక్రమంగా వసూళ్ళు చేస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ అనధికారికంగా వసూలు చేసిన రూ.35వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## 108,102,1962లను తనిఖీ చేసిన ప్రాజెక్టు మేనేజర్



అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్)–ఉమ్మడి ఖమ్మం జిల్లా 108, 102, 1962ల ప్రాజెక్టు మేనేజర్ భూమా నాగేందర్ మంగళవారం మండలంలో పర్యటించి వాటియొక్క పనితీరును తనిఖీ చేశారు. ఆకస్మిక తనిఖీ చేసిన ఆయన సంబంధిత సిబ్బంది పనితీరును పర్యవేక్షించారు. ఈ క్రమంలో సిబ్బంది పనితీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 108 ఇఎంటి రాము, పైలట్ అన్వర్, 102 పైలెట్ ధర్మరాజు, 1962 రవి, వెటర్నరీ డాక్టర్ రాహుల్ కుమార్, ఇఎంఇ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి




టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ, వరి ధాన్యానికి క్వీంటాకు రూ 500లు బోనస్ ఇస్తానన్న హామీని ప్రభుత్వం అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొక్కల భాస్కర్ మంగళవారం డిమాండ్ చేశారు. టేకులపల్లి మండల కేంద్రంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు ఊక్లా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిలీ విత్తనాలు, ఎరువులు ,పురుగుమందులను మార్కెట్ లోకి రాకుండా అరికట్టాలని,నాణ్యమైన మేలైన విత్తనాలను 75 /సబ్సిడీ పై రైతులకు సకాలంలో ప్రభుత్వం నేరుగా అందజేయాలన్నారు. రైతు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరను ప్రభుత్వం ప్రకటించి, నేరుగా కొనుగోలు చేయాలని, రైతాంగ ఆత్మహత్యలను నివారించాలని, రైతు బీమా పథకాలను, రైతు డెవలప్మెంట్ కొరకు పాటుపడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసంఘం రాష్ట్ర నాయకులు ఉప్పర బోయిన రామ్మూర్తి , సనప పోమ్మయ్య, న్యూడెమోక్రసీజిల్లా నాయకులు కందగట్ల సురేందర్, బానోత్ రాంసింగ్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గిద్దె బోయిన రామచంద్రు, బానోత్ క్రాంతి కుమార్ ,అజ్మీర భద్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాశేఖర్ భౌతిక దేహానికి నివాళుర్పించిన బిఆర్ఎస్ పార్టి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని పాములపల్లి గ్రామానికి చెందిన కుంజా రాజశేఖర్(28) సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మంగళవారం వారి స్వగృహంకి వెళ్లి వారి భౌతికదేహానికి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు.

## పంచాయతీల శానిటేషన్ పనులను తనిఖీ చేసిన డిఎల్పి రాజీవ్ కుమార్.

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – రాష్ట్రవ్యాప్త తనిఖీలలో భాగంగా కొత్తగూడెం డివిజన్ పంచాయతీ అధికారి రాజీవ్ కుమార్ మంగళవారం ఇల్లందు మండలంలోని ఇంద్రానగర్ బాలాజీ నగర్ పంచాయతీలలో నర్సరీ నిర్వహణ, శానిటేషన్, కాలువల, రహదారుల పరిశుభ్రత, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ షెడ్, స్మశాన వాటికలతదితర కార్యక్రమాల పనితీరును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ పంచాయతీ కార్యదర్శి గుంటి తిరుపతిరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యాశాఖ విడుదల చేసిన మెమో 11143 ను వెంటనే రద్దు చేయాలి

## ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్, తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో సంబంధించిన అధికారులకు వినతి పత్రం .



**ఖమ్మం సూర్య ప్రతినిధి** : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002లో నూతనంగా ఇంగ్లీషు మరియు ఫిజిక్స్ స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ప్రవేశపెట్టబడినవి . దీంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు హిందీ ఇంగ్లీషు ఫిజిక్స్ బయాలజీ మాథ్స్ సోషల్ అని ఏడు రకాల ఉపాధ్యాయ పోస్టులు కలవు . ఎవరైనా వారి సబ్జెక్టును బోధించాలి . అయితే ఫిజిక్స్ మరియు గణిత ఉపాధ్యాయుల మధ్య ఆరవ మరియు ఏడవ తరగతి గణితం ఎవరు బోధించాలి అని సమస్య ఏర్పడింది . మ్యాథ్స్ అసిస్టెంట్ 7 8 9 మరియు 10వ తరగతి గణితం బోధించాలని జీవో నెంబర్ 77 2016 లో విడుదల అయింది . ఫిజిక్స్ స్కూల్ అసిస్టెంట్ ఆరవ గణితము 8 9 10 ఫిజిక్స్ బోధించాలని ఈ జీవో తెలిపింది . అలా ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా నడుస్తున్న వాతావరణాన్ని పాఠశాల విద్యాశాఖ సెక్రటరీ నూతనంగా ఇచ్చిన జీవో ప్రకారం 6 7 గణితమును ఫిజిక్స్ ఉపాధ్యాయులు బోధించాలని పేర్కొన్నారు . ఇది అనైతికం . ఫిజిక్స్ ఉపాధ్యాయుడు గణితం బోధించడం వలన మ్యాస్ వారికి కేవలం మూడు పీరియడ్లు మాత్రమే ఉంటాయి . ఫిజిక్స్ ఉపాధ్యాయుడికి ఐదు పీరియడ్లు మరియు రెండు లాబ్ యాక్టివిటీ పిరియడ్లు మరియు రెండు కంప్యూటర్ పిరియడ్ , ఇవే కాక ఇన్స్పైర్ వంటి



సైన్స్ కార్యక్రమాలు లో పిల్లలకు శిక్షణ ఇచ్చుట ఇలాంటి పదనపు కార్యక్రమాల వల్ల ఫిజిక్స్ ఉపాధ్యాయుడు అధిక శ్రమకు ఒత్తిడికి లోను అగుచున్నారు . కావున కొత్తగా ఇచ్చుట ఈ జీవాన్ని వెంటనే రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఫిజిక్స్ ఫోరం ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ కు మరియు జిల్లా విద్యాశాఖ అధికారి కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది . ఈ కొత్త జీవాన్ని రద్దుచేసి పాత విధంగానే ఫిజిక్స్ మరియు మాథ్స్ ఉపాధ్యాయులు చలో నాలుగు క్లాసులు బోధిస్తే



ఇరు సబ్జెక్టు ఉపాధ్యాయులకి న్యాయం ఉంటుందని ఖమ్మం జిల్లా ఫిజిక్స్ ఫోరం అభిప్రాయపడింది . కావున పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లాలని కలెక్టర్ ని కోరినాం . ఈ కార్యక్రమంలో జిల్లా ఫోరం అధ్యక్షులు దుస్సా జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ మరియు ఆదిత్య కుమార్, కామేశ్వరరావు , చిట్టి కుమారి, చంద్రశేఖర్, ఊటుకూరు శ్రీనివాస్, రంగనాథ్, రమేష్, వేణు, కటారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు







## మధిర టిడిపి పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ప్రపంచంలో తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలను మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యదర్శి చేకూరి శేఖరబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిననంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రదాత, పేద ప్రజల అభివృద్ధికి విశేష కృషి చేసిన మహానాయకుడు ఎన్టీఆర్ అని నేతలు



కొనియాడారు. సినిమా రంగంలో ఎన్నో పాత్రలకు జీవం పోసి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడుగా అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు.సినీ,రాజకీయ జీవితంలో ఎన్టీఆర్‌కు ఎవరూ సాటిలేరని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు అన్నారు అనంతరం మదర్ తెరిస్సా సేవాసదనమున,ఆదరణ సేవా సమితి జిగుమాడు నందు,ఆర్కే ఫౌండేషన్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ మండల అధ్యక్షుడు మారేడు పుల్లారావు, 14వ వార్డు కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వంగాల రామకోటి, రాష్ట్ర తెలుగు యువత బాధ్యులు ఎలమంచిలి శివ, సీనియర్ నాయకులు గడ్డం రమేష్, మేడ వెంకటేశ్వరావు, చావా శివాజీ, మొలకలపల్లి వినయ్, చెన్నాం స్వామి, గడ్డం మల్లికార్జునరావు, దేవబత్తిని వెంకట్, వీరవల్లి కోటేశ్వరరావు, పాశం రామనాథం, బోనాలు ప్రసాదు, వాసిరెడ్డి ఈశ్వరరావు, గూడల్లి నాగయ్య, చేకూరి రవి, స్థిరపంగి ఆశీర్వాదం, గద్దల నరసింహారావు, చట్టు వెంకటేశ్వర్లు, వేల్పుల కొండ, వినుకొండ కృష్ణమూర్తి. తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాల స్థావరంపై పోలీసులు దాడి



**పోలీసుల అదుపులో ఏడుగురు పందెం రాయుళ్లు.**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....కోడి పందాల స్థావరం పై వీఎం బంజర్ పోలీసులు శనివారం దాడి చేసారు. పెనుబల్లి మండలం కర్రాలపాడు గ్రామ శివారులో మామిడి తోటలో కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో స్థావరంపై వి.ఎం.బంజర్ ఎస్ఐ కె. వెంకటేష్ తన సిబ్బందితో దాడి చేసి రెండు కోడి పుంజులు, మూడు బైక్ లు, 4500 రూపాయల నగదుని రెండు కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నారు. కోడి పందాలు నిర్వహిస్తున్న ఏడుగురు పందెం రాయుళ్ళని అదుపులోకి కేసు నమోదు చేశారు. గ్రామాల్లో కోడి పందాలు, పేకాట, బెట్టింగ్ వంటి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కె. వెంకటేష్ హెచ్చరించారు.

# రైతులకు విత్తనాలు పంపిణీ

**వైరా.సూర్యమేజర్ న్యూస్**–వైరా మండలం రైతు సోదరులందరికీ తెలియజేయునది...పచ్చిరొట్ట విత్తనాలైనా జీలుగా మరియు జనుముల పంపిణీ కార్యక్రమం 29.05.2024 అనగా బుధవారం ఉదయం నుండి పంపిణీ చేయడం జరుగుతుంది. పంపిణీ కార్యక్రమంలో భాగంగా వైరా మండల ఏఈవోలు, సొసైటీ స్టాఫ్ ఒకరు కలిసి గ్రామాల వారీగా సీడ్ పోర్టల్ లో ఆన్లైన్ చేయడం కొరకు రైతు పట్టాదారు పాసుబుక్ తీసుకొని ఆన్లైన్ చేసి కుపన్ జనరేట్ చేయడం జరుగుతుంది. సంబంధిత ఏఈవోలు గ్రామాల్లో ఉన్న రైతు సోదరులకు ముందుగానే తెలియజేసుకొని గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. కావున రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని జీలుగా మరియు జనుము, పచ్చిరొట్ట విత్తనాలను తీసుకొని భూసారాన్ని పెంచుకోవాల్సిందిగా కోరడమైనది.మీ గ్రామాల్లోకి సందర్శించి ఆన్లైన్ చేసి కూపన్ జనరేట్ చేస్తారు, జీలుగులకు రైతు చెల్లించవలసిన ధరను మీకు కేటాయించిన సొసైటీ నందు డబ్బులు చెల్లించి తీసుకోవాలి. ఆన్లైన్ విధానంలో మాత్రమే మీరు జీలుగు, జనులు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. రైతు చెల్లించవలసిన ధర జీలుగా 30 కిలోల బ్యాగు 1116/- జనుము 40కిలోల బ్యాగు 1448/- షెడ్యూల్స్ ప్రకారం 29.05.2024 న 1.సోమవారం, గ%శీ%డగల పాడు %ఖవశీ% రాజేష్ 2.నారపునేనిపల్లి,పూసలపాడు ఏఈవో.కీర్తి 3.పాలడుగు గొల్లెనపాడు %ఖవశీ% కమలాకర్ 4.దాచాపురం,గరికపాడు %ఖవశీ% సైదులు 5.కొండకోడిమ, ముసలిమడుగు వెంకటనరసయ్య లు 30.05.2024 న లక్ష్మీపురం బ్రాహ్మణపల్లి అష్ణగుర్తి వాల్లపురం లింగన్నపాలెం విప్పలమడక రెబ్బవరం 31.05.2024న తాటిపూడి, కష్టాల గొల్లపూడి, మెడిబండ ఖానాపురం గన్నవరం సిరిపురం పుణ్య పురం గ్రామాల సందర్శన జరుగుతది. జిలుగుల పంపిణీ కార్యక్రమాన్ని సొసైటీ వైరా నందు వైరా డివిజన్ ఏ డి ఏ శ్రీమతి టి. కరుణ శ్రీ మేడం చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఓ పవన్ కుమార్ ఏఈవోలు సొసైటీ సీఈఓ రామకృష్ణ సోమవారం గ్రామ రైతులు పాల్గొన్నారు.



# వైరా లో ఘనంగా యన్. టీ.ఆర్.101 వ జయంతి వేడుకలు

వైరా.సూర్యమేజర్ న్యూస్:ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతి వేడుకలు ను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు చెరుకూరి చలపతిరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసి పేదల సంక్షేమం కోసం పనిచేసిన మహెూన్నత వ్యక్తి అని కొని ఆడారు రాష్ట్ర ప్రజలకు తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని నింపారని అన్నారు ఆయన స్థాపించిన సంక్షేమ పథకాలు ఇప్పుడు పరిపాలిస్తున్న రాష్ట్రాలు సైతం అమలు చేస్తున్నారని అన్నారు ఎన్టీఆర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా



తీసుకోవాలని కోరారు రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ముందు పార్టీ జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమంలోవైరానియోజకవర్గఇన్చార్జ్ చెరుకూరి చలపతిరావు. మండలఅధ్యక్షులు కిలారుసురెందర్.పట్టణఅధ్యక్షులుమన్నెపల్లిప్రదీప్.మందడ పుమధుసూదనరావు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్.టి.ఆర్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి ఘనంగా సంబురాలు
- పూలమాల వేసి నివాళులర్పించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల,ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయిదయానంద్





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలుగు వారి ఆరాధ్యదైవం, నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ నందమూరి తారకరామారావు 101 వ జయంతి వేడుకలు మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎన్.టి.ఆర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిదులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి, రాష్ట్ర నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నందమూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి నాయకులు,కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజల రాణి, కౌన్సిలర్స్ గ్రాండ్ మౌలాలి,పద్మజ్యోతి,నాగలక్ష్మి,నాగుల్ మీరా,సలీమా ఖాతూన్ ,చల్లగుండ్ల నర్సింహరావు, నరుకుళ్ళ అప్పారావు, గాదే చెన్నారావు,జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ , కొత్తూరు ప్రభాకర్ రావు,పసుమర్తి చందర్ రావు, వినుకొండ కృష్ణ,కుమారి, రజియా,బొంతు శ్రీనివాసరావు, రాయల నాగేశ్వరరావు, సందీప్ గౌడ్, కొండపల్లి మహేష్, మానుకోట ప్రసాద్ ,మట్టా చెన్నారావు,కమల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కమలాపురంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే 28)మండలంలోని కొత్త కమలాపురం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి,టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు నూట ఒకటవ జయంతి వేడుకలను కొత్త కమలాపురంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు దూదిపాళ్ల భాస్కర్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.ఘనంగా టిడిపి కార్యకర్తలు నివాళులర్పించారు.అనంతరం ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసినటువంటి అభివృద్ధి పనులను పూర్తి చేసుకున్నారు.కార్యకర్తలు మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐలు వడ్డే సంపత్,వడ్డే ఉదయ్,టీడీపీ,కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు గుత్తా గంగయ్య,వడ్డే రంగారావు,కేతారపు నరసింహ,వేగినాటి రాంబాబు,శాగంటి కోటయ్య,దూదిపాళ్ల ఉపేందర్,శాగంటి శ్రీనివాస్,ఆళ్ల శ్రీనివాస్, సింగంశెట్టి బ్రహ్మయ్య,మార్కాపురం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ను పకడ్బందీగా నిర్వహించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్య ప్రసాద్**





ఖమ్మం, (సూర్య బ్యూరో): జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాలకనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్స్, డిపార్ట్మెంట్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లకు గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణపై చేపట్టిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని, సూచనలు చేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం గ్రూప్-1 ప్రిలిమినరీ పరిక్షల నిర్వహణ చేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి సారిగా బయోమెట్రిక్ పద్దతిన పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. జిల్లాలో మొత్తం 52 సెంటర్లు ఏర్పాటు చేయగా, 18403 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవనున్నట్లు ఆయన అన్నారు. డిపార్ట్ మెంట్ అధికారులు పరీక్షల ముందు రోజు పరీక్షా కేంద్రాలలో మౌళిక సదుపాయాలు పరిశీలించి, నివేదిక సమర్పించాలని అన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఒక రోజు ముందే తమ పరిక్ష కేంద్రాన్ని తెలుసుకోవాలని తెలిపారు. జూన్ 01 నుండి అభ్యర్థుల హాల్ టికెట్స్ టిజిఎస్పిఎస్సి సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. అభ్యర్థులు పరిక్షా కేంద్రానికి ఉదయం 9.00 గంటలకే చేరుకోవాలని అన్నారు. ప్రతి కేంద్రంలో ఉదయం 10.00 గంటలకు గేట్లు మూసివేయాలని అధికారులని ఆదేశించారు. మహిళా అభ్యర్థులను తనిఖీలు చేయడానికి, ప్రత్యేకంగా మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పరీక్ష హాలులో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థికి అభ్యర్థికి ఒక మీటరు దూరం పాటించేలా చూడాలని అన్నారు. ప్రతి అభ్యర్థి హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఆధార్, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి వెంట తెచ్చుకోవాలని తెలిపారు. హాల్ టికెట్ పై అభ్యర్థి ఫోటో సరిగా లేకపోతే గెజిటెడ్ అధికారిచే అటెస్టెడ్ చేయించుకొని, సొంత డిక్లరేషన్ రాసి ఇవ్వాలని, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్కాడ్స్ , డిపార్ట్మెంట్ అధికారులకు కూడా సెల్ ఫోన్ లు అనుమతి లేదని అన్నారు. అభ్యర్థులకు ఎలక్ట్రానిక్స్ గాడ్జెట్స్, సెల్ ఫోన్లకు అనుమతి లేదని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో అదనపు డిసిపి ప్రసాదరావు, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. జాన్ బాబు, ఎస్బిఐటి ప్రిన్సిపాల్ డి. రాజకుమార్, జిల్లా అధికారులు ఫ్లైయింగ్ స్కాడ్స్, డిపార్ట్మెంట్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## 101 జన్మదినానికి ... 101 మొక్కలు నాటారు

-శ్రామికులకు అన్నదానం

- తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో ఘనంగా ఎన్.టి.ఆర్ జయంతి

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



స్వర్గీయ నందమూరి తారకరామారావు 101 జయంతి సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో ,సిద్దారం ఎం.పి.టి.సి మోరంపూడి అరుణ దంపతుల అద్యక్షతన పట్టణంలోని ఎన్.టి.ఆర్ కాలువ గట్టుపై 101 మొక్కలు నాటారు.అనంతరం కాలువ పనులు చేస్తున్న కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి,మిఠాయిలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బొంతు శ్రీనివాసరావు ,కోట సత్యనారాయణ ,కంచర్ల వెంకటేశ్వరరావు ,కంచర్ల రమేష్ ,లింగారెడ్డి సత్యనారాయణ,నాగేశ్వరరావు ,భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం సీనియర్ నాయకులు జగ్యా మృతి..

**నివాళ్లు ఆర్పించిన సిపియం జిల్లా కార్యదర్శి నున్నా**

సింగరేణి(కారేపల్లి మే 28)మండలం గాదెపాడుకు చెందిన సీపీఎం సీనియర్ నాయకులు, మత్స్యసహకార సంఘం మాజీ అధ్యక్షులు భూక్యా జగ్యా సోమవారం రాత్రి మృతి చెందారు.కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అయన పరిస్థితి విషమించి మృతి చెందారు.భార్య కాంతి,కుమారులు ప్రసాద్,సురేష్‌లు ఉన్నారు.జగ్యా మృతి విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రంలు గాదెపాడులో ఉన్న జగ్యా మృతదేహాంపై సీపీఎం పతాకాన్ని ఉంచి నివాళ్లు ఆర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా పార్టీ పై విశ్వాసంతో పని చేసిన నిఖార్సైన నాయకుడు జగ్యా అని కొనియాడారు.ఆయన మృతి కుటుంబానికే కాక పార్టీ కి తీరని లోటన్నారు.జగ్యాకు నివాళ్లు ఆర్పించిన వారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ,కొండబోయిన నాగేశ్వరరావు,మెరుగు రమణ,మండల కార్యదర్శి కే.నరేంద్ర,ఎంపీటీసీ భూక్యా సోనా జామ్లా,సర్పంచ్ కేలోత్ స్వప్న సూర్యకుమార్,సోసైటీ డైరక్టర్ కొత్తూరి రామారావు,సీపీఎం నాయకులు వజ్జా రామారావు,కే.ఉమావతి, ఎండీ.ఇస్మాయిల్,కరపటి సీతారాములు, వల్లభినేని మురళి,భూక్యా లక్ష్మన్, గ్రామపెద్దలు జంపాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి,సూర్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వేంపాటి వెంకటేశ్వరరావుకి నివాళులర్పించిన మంత్రి తుమ్మల,ఎం.ఎల్.ఏ డా.మట్టా





సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ మండల పరిదిలోని తాళ్ళమడ గ్రామానికి చెందిన వెంపాటి లక్ష్మినారాయణ తండ్రి వేంపాటి వెంకటేశ్వరరావు మొదటి వర్ధంతి సందర్బంగా రాష్ట్ర వ్యవసాయశాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ మంగళవారం వారి నివాసానికి వెళ్ళి వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్ళులర్పించారు. ఆమె వెంట తాళ్ళమడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నివాళులర్పించిన ఎంపీ నామ నాగేశ్వరరావు

**- బసవతారకం హాస్పిటల్ లో నందమూరి బాలకృష్ణ కలిసి ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నామ నాగేశ్వరరావు**
**- వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపిన బసవతారకం హాస్పిటల్ : నామ నాగేశ్వరరావు**







ఖమ్మం, సూర్య బ్యూరో...
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అంటూ తెలుగువారి ఆత్మగౌరవం నిలబెట్టిన నాయకుడు, విశ్వవిఖ్యాత, నటసార్వబౌమ, నటరత్న, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా మంగళవారం హైదరాబాద్ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ లో జరిగిన వేడుకల్లో హాస్పిటల్ ట్రస్ట్ చైర్మన్ నందమూరి బాలకృష్ణతో కలిసి ట్రస్ట్ మెంబర్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లోని చిన్న పిల్లల వార్డుల్లో పండ్లు పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల వారికి రెండు రూపాయలకే కిలో బియ్యం ఇవ్వడం తో పాటు జనతా వస్త్రాలు, పక్కా గృహాలు నిర్మించి పేదలకు ఇచ్చారని గుర్తు చేశారు. ఆ రోజు ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు అండగా ఉండేందుకు బసవతారకం హాస్పిటల్ స్థాపించి వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను నందమూరి బాలకృష్ణ గారు కొనసాగిస్తూ ఆపదలో ఉన్న వారికి నేను ఉన్నాను అంటూ అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఆయన స్ఫూర్తి తోనే రాజకీయాల్లోకి వచ్చిన తాను పార్లమెంట్ లో 15వ లోక్ సభ లో పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఉన్న సమయంలోనే ఎన్టీఆర్ గారి విగ్రహ%శీ% ఏర్పాటు తన నేతృత్వంలోనే జరగడం తనకు గర్వకారణంగా ఉందని అన్నారు. కార్యక్రమం లో జె ఎస్ ఆర్ ప్రసాద్, సీఈఓ డా. కే కృష్ణయ్య, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి. సుబ్రమణేశ్వరరావు, సునీల్ టాండన్, డాక్టర్ ఫణి కోటేశ్వరరావు, డాక్టర్ కల్పనా రఘునాథ్, సహ మెడికల్, నాన్ మెడికల్ సిబ్బంది, హెచ్ ఓడి లు పాల్గొన్నారు.

# ఎన్.టి.ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన సండ్ర

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, నవరస నటసార్వభౌములు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్ 101వ జయంతిని పురష్కరించుకుని మంగళవారం సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య హైదరాబాద్ లోని ట్యాంక్‌బండ్ వద్ద గల ఎన్.టి.ఆర్ ఘాట్ వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగు జాతి కీర్తి శిఖరం, నటునిగా, నాయకునిగా ఎన్.టి.ఆర్ తెలుగుజాతి హృదయాలను గెలుచుకున్నారన్నారు. నలభై ఏళ్ల పాటు వందల చిత్రాల్లో విలక్షణ నటనను కనబర్చి విభిన్నమైన పాత్రల్లో నటించి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడయ్యారని, ప్రజలే దేవుళ్లు-సమాజమే దేవాలయమంటూ ప్రజాసేవలో తరించారని కొనియాడారు. ప్రజా నాయకుడిగా ఉంటూ అందరితో అన్న అని అభిమానంగా పిలుచుకునే స్థాయికి చేరారని పేర్కొన్నారు.తెలుగుజాతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.

# నాణ్యత పాటించని హెూటల్స్ రెస్టారెంట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

**– అదనపు కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసిన బి.ఎస్పీ జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):ఖమ్మం పట్టణంలో రోజుకు పుట్టగొడుగుల్లా హెూటల్స్, రెస్టారెంట్లు పెరుగుతూ ఉన్నాయని, అందులో అనేక హెూటల్స్ నాణ్యమైన ఆహారాన్ని అందించడం లేదని కనీసం ప్రభుత్వ నియమ నిబంధనలు కూడా పాటించడంలేదని ఇటువంటి హెూటల్స్, రెస్టారెంట్లు పై కఠిన చర్యలు తీసుకోవాలని బి.ఎస్పీ జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వర రావు ఆద్వర్యంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఇటీవల కాలంలో అనేక హెూటల్ రెస్టారెంట్ యాజమాన్యాలు ఎంతోకాలంగా నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వండుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని,నిబంధనలకు విరుద్ధంగా ఆహార నాణ్యత పాటించినటువంటి హెూటల్ యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు,ముదిగొండ మండల నాయకులు బంక వీరభద్రం,డి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పునీత అన్నమ్మ నూతన దేవాలయ ప్రతిష్ట కార్యక్రమం








ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామంలో నూతనముగా నిర్మించిన పునీత అన్నమ్మ అమ్మవారి దేవాలయ ప్రతిష్ట కార్యక్రమాన్ని హైదరాబాద్ అగ్ర పీఠాధిపతులు కార్డినల్ పూల అంతోని, అయ్యవారిగూడెం విచారణ గురువులు సూరేపల్లి ఐజాక్ తో కలిసి మంగళవారం ప్రారంభించారు.ఖమ్మం మేత్రాసనంలోని అయ్యవారిగూడెం విచారణలో పునీత అన్నమ్మ పేర నూతన దేవాలయాన్ని సూరేపల్లి హైజాక్ ఆధ్వర్యంలో నిర్మించారు.నూతన దేవాలయమును ప్రతిష్టించడానికి ముఖ్య అతిథులుగా హాజరైన హైదరాబాద్ అగ్రపీఠ ఆధిపతులు కార్డినల్ పూల అంతోని,ఖమ్మం పీఠాధిపతులు సగిలి ప్రకాష్,ఏలూరు మరియు విశాఖ అగ్ర పీఠాధిపతులు పాలిమెర జయరావు, వరంగల్ పిఠాధిపతులు ఉడుముల బాల, నల్లగొండ పీఠాధిపతులు కరణం ధమన్ కుమార్ లను బైక్ ర్యాలీచే మేళ తాళాలతో,కోలాట బృందంతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి,నూతన దేవాలయమునకు తీసుకొని వచ్చారు. హైదరాబాద్ అగ్రిపితాధి పతులు కార్డినల్ పూల అంతోని తదితర పీఠాధిపతులు కలసి పలువురు గురువుల, సంఘస్తులు,వచ్చినభక్తులు సమక్షంలో దేవాలయ ముఖ ద్వారంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పిఠాధిపతులు శాంతికి నిదర్శనంగా శాంతి కపోతములైన పావురములను గాలిలోకి ఎగరవేశారు.వరంగల్ పిఠాధిపతులు ఉడుముల బాల ప్రసంగిస్తూ ఈ దేవాలయం సమస్త జనులందరికీ ప్రార్థనా మందిరము అని,ప్రతి ఒక్కరి శరీరం ఒక దేవాలయం అని దానిని అందరూకాపాడుకోవాలని, పునీత అన్నమ్మ అమ్మవారి దేవాలయం ప్రతిష్ఠించుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. పునీత అన్నమ్మ అమ్మవారు అందరికీ ఆయురారోగ్యాలు కలగజేయాలని,అందరికీ ధన ధాన్యములు పండేలా అష్ట ఐశ్వర్యములు కలిగేలా చూడాలని, ఇక్కడికి వచ్చి ప్రార్థన చేసినటువంటి భక్తులందరికీ అన్నమ్మ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని వాక్యోపదేశం చేశారు.అదేవిధంగా దేవాలయంలో పీఠంను మందసమును,14 స్థలాల గుర్తులను,ఆశీర్వాదం ద్వారా ప్రారంభించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం గ్రామానికి చెందిన దాతల వితరణతో నిర్వహించారు.అయ్యవారిగూడెం విచారణగురువులు ఐజాక్ సూరేపల్లి ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు అగ్ర పీఠాధిపతులకు, గురువులకు,భక్తులకు సహకరించిన సంఘ పెద్దలకు,మరియా దళ సభ్యులకు, రక్షణగిరి యూత్ సభ్యులకు,గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా నందమూరి తారకరామారావు జయంతి ఉత్సవాలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తెలుగుదేశం వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలో బచ్చోడు ఆయా గ్రామాల్లో ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, మండల పార్టీ అధ్యక్షులు నామా ప్రసాద్ పిండిపోలు గ్రామం శివారు పాపాయిగూడెంలో %చీ=% చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జెండా ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో నామా ప్రభాకర్ , నామా వెంకటయ్య , రేపాల ఉపేంద్ర్ , పూజల వెంకన్న , సైదులు తదితరులు పాల్గొని కార్యకర్తలు ప్రజలకు పండ్లు స్వీట్లు పంచారు.తిరుమలాపాలెం గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యం లో కార్యక్రమాలు నిర్వహించారు స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి పిల్లలకు మిఠాయిలు పంచారు , ఈ కార్యక్రమంలో మల్లీడి రమేష్ , మల్లీడి నాగేశ్వరరావు , రమావత్ శ్రీనివాస్, మద్దినేనిని హరనాద్ పర్వత నాగులు , వడ్డూరి వెంకన్న గొర్రెపాటి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు ,

## ఏన్కూరులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



ఏన్కూరు మే 28: ఏన్కూరు మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఏన్కూరులో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొనకంచి రామకృష్ణ, ఎంపీపీ ఆరేం వరలక్ష్మి,మాజీ జెడ్పిటిసి కోపేల శ్యామల,మాజీ ఉపసర్పంచులు తోట గిరిజ,వేముల రమేష్ నాయకులు ఆరేం రామయ్య,తోట రాధాకృష్ణ,సాయిలు నాగయ్య,మేడ ధర్మారావు, జాగర్లముడి సురేష్,కోపేల రామారావు,ఆళ్ల చిన్న సుబ్బారావు,జనార్ధన్,గాదే శేషయ్య,శంకరయ్య,లెనిన్,నవీన్,వేణు,శ్రీహరి పాల్గొన్నారు.

# ఇందిరా క్రాంతి పథకం వివో పద్మ కు నివాళులు.

**నివాళిర్పించిన ఐకెపి ఏపీఎం అలివేలుమంగ**

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



మండల పరిధిలోని ఏలు వారి గూడెం గ్రామానికి చెందిన ఐకెపి వివో ఏ కంచర కుంట్ల పద్మ (50) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు మృతి వార్త తెలుసుకున్న ఇందిరా క్రాంతి పథకం ఏపీఎం అలివేలు మంగ తమ సిబ్బంది తో మృతురాలు కంచర కుంట్ల పద్మ భౌతికాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ దేవేందర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ గాజుల ఉపేందర్ యలమారెడ్డి అశోక్ రెడ్డి మద్దికుంట్ల యమునా రెడ్డి గుగులోత్ నరసింహ ఇందిర క్రాంతి పథకం వివో ఏ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల సీసీలు కొండబాల సావిత్రి బెల్లం అనిత రేణుక జయపాల్ రవి నీరుడు దేవ సుందర్ వివో ఏలు మేకల కృష్ణవేణి కమ్మ కోమటి రమాదేవి మెట్టు రాణి గోపోజి ఉపేంద్ర చిట్టెంనోజు జ్యోతి కుసుమ వసంత ఆశ జయ బి పద్మ నీరుడు లలిత ఆశ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు

# అందకారంలో కార్మిక కాలనీ వీధులు

- మౌలిక వసతులు కల్పనలో
సింగరేణి అధికారుల నిర్లక్ష్యం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కార్మికులు







**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని అయ్యగారిపేటలో సింగరేణి కార్మికుల కోసం నిర్మించిన పి.వి.ఎన్ కాలనీలోని వీధులు అందకారంతో అధికారులను వెక్కిరిస్తున్నాయి. కాలనీపై గతంలో వరుస కథనాలు వచ్చిన నేపద్యంలో అరకొర వసతులు కల్పించి సింగరేణి అధికారులు చేతులు దులుపుకున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. కాలనీ పక్కనే శ్మశాన వాటిక ఉందని, పి.వి.ఎన్ కాలనీ నుండి మైన్ కు వచ్చే సమయంలో స్మశాన వాటిక పక్కనుండి రావాల్సి వస్తుందని, రాత్రి వేళల్లో వీదులకు హాజరయ్యే ఉద్యోగులు , మహిళ సోదరీమణులు నిత్యం భయపడుతూ విధులకు హాజరవుతూ, భయంగా కాలం వెళ్ళదీస్తున్నామని,రాత్రి వేరే ప్రాంతాలకు వెళ్ళి కాలనీకి రావాలంటే నరకం కనిపిస్తుందని, అంతేకాకుండా వేసవికాలం కావటంతో విష సర్పాల సంచారం ఎక్కువగా ఉంటుందని, అరకొర వసతులతో కాలనీని నిర్మించిన అధికారులు పలుమార్లు ఆయా సంఘాల ద్వారా మౌలిక వసతులు కల్పించాలని వినతి పత్రాలు అందించినా స్పందించటం లేదంటున్నారు కార్మిక సంఘాల నాయకులు. కాలనీ వీధులో విద్యుత్ దీపాలు లేక సుమారు మూడు నెలలు గడుస్తున్న సింగరేణి యాజమాన్యం పట్టించుకోవటం లేదని వాపోయారు. సింగరేణి యాజమాన్యం ఉత్పత్తితోపాటు ఉద్యోగుల సంక్షేమం విషయంలో కూడా ప్రత్యేక చొరవ తీసుకోవాలని మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కార్మికులు కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# పక్కాగా ఓట్లను లెక్కించాలి..

ప్రతిదీ రికార్డు అవుతుంది..
చిన్న పొరపాటు జరగొద్దు..
కౌంటింగ్ కు పకడ్బందీ
ఏర్పాట్లు చేపట్టాలి..
పటిష్టమైన భద్రత కల్పించాలి..
ఈసీఐ నిబంధనలను పాటించాలి..
ఎప్పటికప్పుడు ఫలితాలను
ఆన్లైన్లో నమోదు చేయాలి..
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కౌంటింగ్ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



ఖమ్మం,సూర్య బ్యూరో..

వచ్చే నెల నాలుగో తేదీన జరగనున్న పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపును పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాల ద్వారా కౌంటింగ్ హాల్లో ప్రతిదీ రికార్డు అవుతుందని, సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఆర్వోలు, ఏఆర్వోలు, సీపీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, కమీషనర్ అఫ్ పోలీస్ సునీల్ దత్,నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. కౌంటింగ్ సందర్భంగా చేపట్టాల్సిన జాగ్రత్తలపై సిఇఓ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, చిన్న పొరపాటు జరగకుండా ఓట్ల లెక్కింపు నిర్వహించాలని సూచించారు. సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా ఉండవద్దని పేర్కొన్నారు. ఆయా జిల్లాల్లో కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. నాలుగో తేదీన ఉదయం 8.00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించాలని, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, ఈవీఎంల ఓట్లు ఒకేసారి లెక్కించాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ త్వర త్వరగా చేపట్టాలని, జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు అధికారుల అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఫలితాల ప్రకటన కోసం మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. రౌండ్ల వారీగా ఫలితాలను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని, అన్ని నిర్ధారించుకున్న తర్వాతనే ఫలితాలను ప్రకటించాలని పేర్కొన్నారు. తప్పులు దొర్లితే ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. కౌంటింగ్ హాళ్ల వద్ద మూడంచెల పోలీస్ భద్రత ఏర్పాటు చేయాలని, ఇతరులు ఎవరూ రాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ఆయా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు కల్పించాలని తెలిపారు. కౌంటింగ్ పారదర్శకంగా జరిగేలా కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కౌంటింగ్ హాల్ బయట ఫలితాలు తెలిసేలా ఎల్ఈడీ స్క్రీన్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గం నుంచి ఐదేసి వీవీ ప్యాట్స్ నుంచి ఓటర్ స్లిప్పులను తప్పనిసరి లెక్కించాలని ఆదేశించారు. ఆయా పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది సెల్ ఫోన్లు కౌంటింగ్ కేంద్రాల్లోకి తీసుకెళ్లేందుకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ వస్తువులకు సైతం అనుమతి లేదని పేర్కొన్నారు. పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించిన అనంతరం సిబ్బంది, ఏజెంట్లను కౌంటింగ్ హాల్లోకి పంపించాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను పాటిస్తూ కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొన్నారు. అవసరమైన కంప్యూటర్లు, ఇంటర్నెట్, విద్యుత్తు సౌకర్యం ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌండ్ల వారీగా ఎప్పటికప్పుడు ఫలితాలను ఆన్లైన్లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈవీఎంలను కౌంటింగ్ హాల్ కు తీసుకెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రిని ఒకచోట భద్ర పరచాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో కీలకమైన కౌంటింగ్ సజావుగా సాగేలా అధికారులు అందరూ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జడ్పి సిఇఓ వినోద్, డిఆర్డిఓ సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యాంప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డి.ఎం. సివిల్ సప్లయ్స్ శ్రీలత, ఖమ్మం, కల్లూరు, కొత్తగూడెం, అశ్వారావుపేట ఆర్డీవోలు గణేష్, రాజేందర్ గౌడ్, మధు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తాం

నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని: ఇన్స్పెక్టర్ శ్రీహరి.







**ఖమ్మం, సూర్య బ్యూరో** నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని నకిలీలు అంటగడితే కేసులు నమోదు చేస్తామని రఘునాథపాలెం ఇన్స్పెక్టర్ శ్రీహరి అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో మండల వ్యవసయశాఖ అధికారి భస్కర్ రావు తో కలసి ఇన్స్పెక్టర్ శ్రీహరి మంగళవారం మండలంలోని విత్తనాలు అండ్ ఎరువుల దుకాణాలలో,గోడౌన్లలో సంయుక్తంగా అకస్మిక తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో ఉన్న విత్తనాల స్టాక్ వివరాలను, ఎరువులు, పురుగు మందులను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాలకు సంబంధించిన బిల్లు పుస్తకాలు, డెలివరీ చలాన్లను, మార్కెటింగ్ అగ్రిమెంట్, వచ్చిన స్టాక్, విత్తనాల విక్రయ రిజిస్టర్, లాట్ రిజిస్టర్, రైతు విక్రయ రిజిస్టర్, లైసెన్స్ సక్రమంగా వున్నాయ లేదా అని పరిశీలించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు.రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటిస్తూ ..కొనుగోలు రశీదు తీసుకోవాలని సూచించారు. డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు రైతులకు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయిచవద్దని, రైతులకు నష్టం కలిగేలా వ్యవహారింవద్దని అన్నారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ఘనంగా తోట వివాహ వార్షికోత్సవ వేడుకలు

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మే 28 :**



పట్టణంలో గోపాలకుంట వీధిలో నివాసము ఉంటున్న సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా, రాగమయి దయానంద్ విజయకుమార్ ల ప్రధాన అనుచరులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, తోట సుబ్బారావు వివాహా వార్షికోత్సవ వేడుకలను గోపాలకుంట వీధి తన నివాస గృహంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నడుమ ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు, డాక్టర్ మట్టా, రాగమయి దయానంద్ విజయకుమార్ లు చరవాణి ద్వారా సుబ్బారావుకు ప్రత్యకంగా వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మట్టా, రాగమయి దయానంద్ విజయకుమార్ లు, జీవితంలో ఇటువంటి వివాహా వార్షికోత్సవ వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, వారు కోరారు . అందులో భాగంగా బారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.....**

మండల కేంద్రంలో రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని వారు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఇంటలిజెన్స్ అనగా పంట ఉత్పత్తులకు వచ్చేటువంటి రేటును ముందుగా అంచనా వేయడం తదనగుణంగా మార్కెట్ ప్రైస్ కూడా ఉండటం గురించి డాక్టర్ విజయ కుమారి వివరించారు. మార్కెట్ రేట్ అంచనాలను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. తదుపరి డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ రఘురామిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి రకాలు ఎంపికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పత్తిలో చేయవలసిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ప్రతిలో కనీసం 60 మిల్లీమీటర్ల వర్షం పడకుండా రైతులు పత్తి పంట విత్తరాదని సూచించారు .తదుపరి డాక్టర్ లీల కుమారి రైతులకు ప్రస్తుతమున్న వాతావరణ పరిస్థితులు ,రాబోయే వాన కాలంలో ఋతుపవనాల రాక మరియు వేడి పవనాలు గురించి వివరించారు . వాతావరణ అనుకూలంగా వివిధ పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు యాజమాన్య పద్ధతులు వివరించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర , రైతులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీ పనులపై సోషల్ ఆడిట్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల పై మంగళవారం సామాజిక తనిఖీ నిర్వహించారు. మండలం లోని కోనాయిగూడెం లో తొలుత గత ఏడాదిలో చేసిన పనులను క్షేత్ర స్థాయిలో జరిగిన పనులను పరిశీలించారు. పనుల కొలతలను స్వయంగా పరిశీలించారు.పనులు చేసిన కూలీల ఇంటింటా తిరిగి చేసిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.కూలీల మష్టర్లు ను తనిఖీ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం లో జరిగిన గ్రామ సభలో సోషల్ ఆడిట్ డీపీఆర్ నరసింహా గ్రామంలో జరిగిన ఏడాది పనుల పై నివేదిక ను చదివి వినిపించారు.గ్రామంలో జరిగిన పనుల పట్ల అభ్యంతరాలు లేకపోవటంతో గ్రామ సభలో సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సభ లో నేలకొండపల్లి ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత మాట్లాడుతూ...ఉపాధి హామీ పథకం పనులను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.పని అడిగిన ప్రతీ ఒక్క రికి పని కల్పిస్తామని పేర్కొన్నారు.నిబంధనల మేరకు పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసీ శేషగిరిరావు,వి.ఎస్.ఏ. సురేష్,టిక్నికల్ అసిస్టెంట్ నాగేంద్ర, యాకయ్య పంచాయతీ కార్యదర్శి బోళ్ళ వీరబాబు,ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు తిగుళ్ల భాస్కర్,ఉపాధి మెట్లు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు విత్తనాల గురించి తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

రైతు వేదికలో రైతులకు వానాకాలంలో విత్తనాలు కొనుగోలులో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు , నకిలీ విత్తనాలు అరికట్టటానికి రైతులు తీసుకోవాల్సిన అటువంటి జాగ్రత్తలపై రైతులకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర పాల్గొని రైతులతో ఆయన మాట్లాడుతూ, రైతులు లైసెన్స్ పొందిన అదీకృత డీలర్స్ దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, రైతులకు ఆయన సూచించారు .రైతులు కొన్న విత్తనానికి తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, ఆ బిల్లులు , విత్తన సంచులు పంట కోసే వరకు దాచుకొని ఉండాలని రైతులకు సూచించారు .ఎవరైనా దళారులు ఊరిలోకి వచ్చి రాత్రిపూట విత్తనాలు అమ్ముటకు గ్రామాలలోకి వచ్చినట్లయితే వెంటనే వ్యవసాయ అధికారి లేదా పోలీస్ వారికి సమాచారం అందించాలనిఆయన రైతులను కోరారు. గుడ్డ సంచులలో అమ్మే విత్తనాలను, లూజుగా అమ్మే విత్తనాలను కొనుగోలు చేయరాదని తెలిపారు . పత్తి విత్తనాలు అన్ని బిజీ టు విత్తనాలు మాత్రమే అని అన్ని ఒకే రకమైన సామర్థ్యం కలిగి ఉంటాయని ,ఒకే రకమైన విత్తనం కోసం ప్రయత్నించవద్దని కోరారు. రైతులు కనీసం 60 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాకుండా పత్తి విత్తనాలు విత్తరాదని అలా విత్తినట్లయితే ఒకవేళ వర్షం లేకపోయినట్లయితే మొలక శాతం తగ్గుతుందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో రైతులు, ఏఈవోలు పాల్గొన్నారు.

# సోసైటీ ఆధ్వర్యంలో సౌమ్య పుట్టినరోజు మజ్జిగ పంపిణీ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



భక్తరామదాసు సర్వీస్ సోసైటీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ను నిర్వహించారు. సోసైటీ ప్రధాన కార్యదర్శి తెల్లగొర్ల లింగస్వామి కుమార్తె తెల్లగొర్ల సౌమ్య పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో సోసైటీ వారి చలి వేంద్రలో మజ్జిగ ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... సోసైటీ ఆధ్వర్యంలో గత 37 రోజుల నుంచి చలివేంద్రంలో ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ను చేపట్టినట్లు తెలిపారు.చలివేంద్రం ద్వారా వేసవి లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేసినట్లు తెలిపారు.అందుకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. సోసైటీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.పుట్టిన రోజు డబ్బులు వృధా చేయకుండా పేదలకు మజ్జిగ ను అందించేందుకు ముందుకు వచ్చిన చిన్నారి సౌమ్య ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు టీ లింగస్వామి, ఎలమద్ది లెనిన్, రాయపూడి నారాయణరావు, సయ్యద్ కాసిం, కడియాల నరేష్, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, మళ్లీ పోయిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దాడులు సరే...కేసు సంగతేంటి...?

**- సత్తుపల్లి ఆర్.టి.ఏ కార్యాలయంలో జరిగిన విచారణ మాటేమిటి..?**

**- ఉన్నతాదికారుల అదేశాలు అమలు ఎందుకు కావట్లే....?**

**- 10 సంవత్సరాల తర్వాత ఆర్.టి.ఏ ఆఫీస్, బోర్డర్ చెక్ పోస్ట్ లలో ఏసీబీ దాడులు**

**- ఉలిక్కిపడ్డ అధికారులు,సిబ్బంది, - సర్దుకున్న ఏజెంట్లు**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**





గత 10 ఏండ్లుగా అర్.టి.ఏ కార్యాలయాలు,బోర్డర్ చెక్ పోస్ట్ ల వైపు ఉన్నతాదికారుల చూపు లేకపోవటం,పూర్తి అండగా నిలవటంతో ఆర్.టి.ఏ అధికారులు,ఏజంట్లది ఆడిందే ఆట,పాడిందే పాటగా మారింది.ఈ క్రమంలో మంగళవారం ఏ.సి.బి ఉన్నతాదికారుల ఆదేశాలతో ఏకకాలంలో అర్.టి.ఏ బోర్డర్ చెక్ పోస్ట్, కార్యాలయాలపై ఏ.సి.బి దాడులు జరగటంతో అధికారులు,ఎజెంట్లు ఉలిక్కిపడ్డారు. వివరాల్లకి వెళ్ళితే. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఏ ఒక్కరోజు కూడా రవాణా శాఖపై ఏ.సి.బి కన్నెత్తి కూడా చూడలేదు ఇందుకు కారణం బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కె.సి.ఆర్ కి పాపారావు అనే రవాణా శాఖ ఉన్నతాధికారి బందువు కావటంతో ఏ.సి.బి అధికారులు రవాణా శాఖవైపు కన్నెత్తి చూడకుండా పాపారావు పావులు కదపటమే కాకుండా భారీగా అవినీతికి పాల్పడాడ్డని పలు పత్రికలు,టివి చానళ్ళు ఆరోపించాయి. ప్రభుత్వం మారటం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు అవినీతి రహిత పాలన అందిచటానికి నడుం బిగించటంతో , ఒక్కో శాఖలోని అవినీతిపై దృష్టి సారించింది. రవాణాశాఖలో అధికారులు,ఎజెంట్లు భారీగా అవినితి,అక్రమాలకు పాల్పడుతున్నారని వరుస కథనాలు వస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ శాఖపై ఓ కన్నెయాలన్ని ఏ.సి.బి అధికారులను అదేశించటం వల్లన అవినీతి అధికారులపై ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట బోర్డర్ చెక్ పోస్ట్ పై ఏ.సి.బి అధికారులు మారువేషంలో వచ్చి దాడులు చేయటంతో ఖమ్మం జిల్లాలోని రవాణా శాఖ కార్యాలయాలు, బోర్డర్ చెక్ పోస్ట్ లలో అలజడి మొదలైంది.అంతేకాకుండా ఆర్.టి.ఏ కార్యాలయాలను అడ్డాలుగా మలచుకొని అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ ఏజంట్ల గుండెల్లో రైళ్ళ పరుగెత్తటమే కాకుండా సత్తుపల్లిలో ఏజంట్లు వారి కార్యాలయాలకు తాళ్ళాలు వేసి కనిపించకుండా పోవట ంతో వాహన దారులు విస్తుపోయారు. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన దాడులలో ఆర్.టి.ఏ అధికారులకు సహకరిస్తున్న ఏజెంట్లను ఏసీబీ అధికారులు వారి ఆధీనంలోకి తీసుకున్నట్లు సమాచారం.

**కేసు సంగతేంటి**

2021 అగస్ట్ లో సత్తుపల్లి ఆర్.టి.ఏ కార్యాలయంలో ఎ.సి.బి అధికారులకు అందిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి ప్రభుత్వ ఆదాయానికి సుమారు.7.50 లక్షల అవినీతి జరిగినట్లు, నిబందనలకు విరుద్దంగా హెవీ డ్రైవింగ్ స్కూల్ సర్టిఫికెట్ లేకుండా లైసెన్స్ లు అందించినట్లు,తప్పుడు దృవపత్రాలు,నఖిలీ ఇన్స్యూరెన్స్ లు ఏజంట్లు ఇవ్వటం,అందుకు అధికారులు సహకరించినట్లు నిర్ధారించుకుని 9 మంది ఎజంట్లు,అదికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేధిక ఇచ్చినట్లు,అట్టి నివేదిక ఆదారంగా రవాణా శాఖ ప్రదాన కార్యదర్శి అట్టి ఏజంట్లపై కేసు నమోదు చేయమని 2023 ఎప్రిల్ లో ఉత్తర్వులు ఇచ్చినా నేటి వరకు అవి అమలు కాకపోవటం విడ్డూరంగా ఉందని,ఏ.సి.బి ఆదికారులు దాడులు చేయటమే కాకుండా అవినీతి ,అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పర్సా సత్యనారాయణ శతజయంతి వేడుకలను విజయవంతం చేయండి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 31, జూన్ ఒకటో తేదీలలో కొత్తగూడెంలో జరిగే పర్స సత్యనారాయణ శతజయంతి వేడుకల్లో మండలంలో ఉన్న కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని సీఐటీయూ ఆటో స్టాండ్ వద్ద సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మిక నాయకుడిగా ఆ సంఘాన్ని స్థాపించి కార్మిక హక్కులకై పోరాడిన యోధుడని, ఎమ్మెల్యేగా గెలిచి పీడిత ప్రజల గొంతుకై అసెంబ్లీలో ప్రజావాణి వినిపించిన ఆదర్శ ప్రజా ప్రతినిధి పర్సా సత్యనారాయణ అన్నారు. సుదీర్ఘకాలం ట్రెండ్ యూనియన్ అధ్యక్షుడిగా పని చేయడం వలన కార్మిక నాయకులు కార్యకర్తలతో పర్సా జీవితం పెనివేసుకుపోయిందని, ప్రజా ఉద్యమాల నుండే ప్రజా నాయకులు జీవిస్తారని పర్సా ఆదర్శప్రాయుడని అన్నారు. కొత్తగూడెంలో జరిగే ఆయన శత జయంతి వేడుకల్లో మనమందరం పాల్గొని కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తిరుపతిరావు, సురేష్, శ్రీను, రామారావు, నరేష్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట ఎరువులు వాడండి.....భూసారాన్ని పెంచండి
### –మండల వ్యవసాయ అధికారి శివరాం ప్రసాద్



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–పచ్చిరొట్ట ఎరువుల వాడకం ద్వారా భూమిలో సేంద్రియ కర్బన శాతాన్ని పెంచి భూసారాన్ని పెంచవచ్చని తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని చర్ల మండల వ్యవసాయ అధికారి శివరాం ప్రసాద్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని చర్ల పిఎసిఎస్ లో మంగళవారం రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఓ శివరాం ప్రసాద్ మాట్లాడుతూ చర్ల మండలంలోని చర్ల, సత్యనారాయణపురం సొసైటీలలో మొత్తం 58 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, ఈ విత్తనాలు కావలసిన రైతులు తమ పట్టా పాసుబుక్, ఆధార్ కార్డు జిరాక్స్ లతో క్లస్టర్ ఏఈఓను లేదా ఏఓను సంప్రదించి పర్మిట్ పొంది సొసైటీల వద్ద జీలుగు విత్తనాలు పొందవచ్చునని తెలిపారు. ఐదు ఎకరాలకు 60 కేజీల జీలుగ విత్తనాలు సరిపోతాయని ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ పోను రైతు వాటాగా 30 కేజీల జీలుగు విత్తనాల బస్తాకు రూ 1116 లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. జీలుగులు విత్తిన తర్వాత 30 నుండి 35 రోజుల వ్యవధిలో 50 శాతం పూత మీద భూమిలో కలియదున్నాలని అలా చేయడంవల్ల జీలుగ రొట్ట కొద్ది రోజులలో భూమిలో కలిసిపోయి కుళ్ళిపోయి సేంద్రీయ కర్బనాన్ని తయారవుతుందని ఈ ప్రక్రియ భూసారాన్ని పెంచుతుందని తెలిపారు. జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఏఈఓ కీర్తి, చర్ల పిఎసిఎస్ సెక్రటరీ జిలాని, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ ఎన్టీఆర్.
### – ఘనంగా ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు.

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)– తెలుగు ప్రజల ఆరాధ్య నాయకుడిగా, వెనుకబడిన అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి గా ఆనతి కాలంలోనే పార్టీని స్థాపించి ఢిల్లీలో తెలుగు వాడి సత్తా చాటిన ప్రజానాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని పినపాక మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో జరిగిన 101 వ జయంతి వేడుకలలో భాగంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికారం లేకపోయినప్పటికీ చెక్కుచెదరని క్రమశిక్షణతో పార్టీ ఆదేశానుసారం పనిచేస్తున్న కార్యకర్తలకు అభిమానులకు త్వరలోనే మంచి రోజులు రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ నబీ, కొంపల్లి నాగేశ్వరరావు, రాయపురెడ్డి సుబ్బారావు, కొండేరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల పనులను వెంటనే పూర్తి చేయాలి
### –జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) – మండలంలోని మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను కలెక్టర్ ప్రియాంక అలా మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యుత్ తీకరణ పనులు ఎందుకు చేపట్టలేదని అధికారులను అడుగగా తమకు అందిన నివేదిక అందు విద్యుదీకరణ పనులు లేనందున చేపట్టలేదని అధికారులు తెలిపారు. అనేకమార్లు టెలికాన్ఫరెన్స్ లు, వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ విద్యుదీకరణ పనులు నివేదిక నందు చేర్చకపోవడం పట్ల ఎంపీడీవో, ఎంఈఓ మండల అసిస్టెంట్ ఇంజనీర్ దీనికి సంబంధించి వివరణ రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కుట్టు కేంద్రం తనిఖీ చేశారు కేవలం 15 శాతం మాత్రమే కుట్టు పని పూర్తి అయిందని అసహనం వ్యక్తం చేశారు. దుస్తుల తయారీ వేగవంతం చేయాలని దానికి అనుగుణంగా టైలర్ లను పెంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఎంపీడీవో జమలారెడ్డి ఏపిఎం నాగార్జున్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య

దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్ )–మండలపరిధిలోని అంకంపాలెం లో పెనుబల్లి ఆదెమ్మ దశదిన కార్యక్రమంలో భద్రాచలం మాజీ శాసన సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య పాల్గొనీ ఆదెమ్మకి నివాళి అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సంధర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం, ఓటింగ్ సరళి గురించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవబోతున్నారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇదే ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి కట్టుగా పనిచేసి విజయం సాధించాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు సూచన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ పెనుబల్లి రమేష్ బాబు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడే వెంకటరావు, కొండ్రు ప్రసాద్, కాక ప్రసాద్,సోయం ముత్యలరావు, మాజీ సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి,తాటి రాము, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కాక రమేష్, కొండ్రు శ్రావణ్, కూరం నాగేష్, పొట్ట వెంకటరావు, కొండ్రు సాయి, నరేష్,జయంత్, వీరభద్రం, నవీన్, వెంకటేష్, దిలీప్, మధు,బాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



## ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్) – పట్టణంలోని సి కాలనీ గేటు వద్ద శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. వివిధ పూలమాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు భార్గవ్ మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు పంచామృత అభిషేకం నిర్వహించామని తెలిపారు తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు పోటెత్తారని తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు,అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్సా సత్యనారాయణ శతజయంతి వేడుకలను విజయవంతం చేయండి..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 31, జూన్ ఒకటో తేదీలలో కొత్తగూడెంలో జరిగే పర్స సత్యనారాయణ శతజయంతి వేడుకల్లో మండలంలో ఉన్న కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని సీఐటీయూ ఆటో స్టాండ్ వద్ద సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మిక నాయకుడిగా ఆ సంఘాన్ని స్థాపించి కార్మిక హక్కులకై పోరాడిన యోధుడని, ఎమ్మెల్యేగా గెలిచి పీడిత ప్రజల గొంతుకై అసెంబ్లీలో ప్రజావాణి వినిపించిన ఆదర్శ ప్రజా ప్రతినిధి పర్సా సత్యనారాయణ అన్నారు. సుదీర్ఘకాలం ట్రెండ్ యూనియన్ అధ్యక్షుడిగా పని చేయడం వలన కార్మిక నాయకులు కార్యకర్తలతో పర్సా జీవితం పెనివేసుకుపోయిందని, ప్రజా ఉద్యమాల నుండే ప్రజా నాయకులు జీవిస్తారని పర్సా ఆదర్శప్రాయుడని అన్నారు. కొత్తగూడెంలో జరిగే ఆయన శత జయంతి వేడుకల్లో మనమందరం పాల్గొని కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తిరుపతిరావు, సురేష్, శ్రీను, రామారావు, నరేష్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం 29, మే 2024

# మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం

**-స్మశాన వాటిక మరమ్మత్తులకు నిధులు లేవంటూ చేతులెత్తేసిన అధికారులు**

**-కింద కూర్చొని పిండ ప్రధానం చేస్తున్నా ప్రజలు**

**-కౌన్సిలర్ మాచర్ల రాజ కుమారి**

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) - మున్సిపాలిటీపరిధిలోని 16వ వార్డు గొల్లగూడెంలో హిందూ స్మశాన వాటిక ఉందని అధికారులు ఎప్పుడు గుర్తిస్తారో అనే ఆలోచన ఆ వార్డు ప్రజలలో ఏర్పడిందని కౌన్సిలర్ మాచర్ల రాజ కుమారి ఆవేదన వ్యక్తం చేశారు. శంకుస్థాపన చేసి సంవత్సరాలు గడిచిన ఇంకా హిందూ స్మశాన వాటిక పూర్తి కాలేదన్నారు. స్మశాన వాటిక చేయించడానికి నిధులు లేవంటూ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరిని తెలుపున్నారన్నారు. సరైన నిర్మాణం లేక వార్డు ప్రజలు కిందనే కూర్చొని పిండ ప్రధానం చేస్తున్నారని తెలిపారు. స్మశాన వాటికలో కనీస వసతులు టాయిలెట్సు, కనీసం సమాధి అయ్యాక స్నానాలు చేయడానికి మంచినీటి సౌలభ్యం, పిండ ప్రదానం చేయడానికి సరైన ఏర్పాటు కూడా లేకుండా చుట్టుపక్కల ఉన్న వార్డు ప్రజలు కూడా ఏం చేయాలో అర్థం కాకుండా దాన సంస్కారాలు చేసి నాన ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దీనిపై స్పందించి వెంటనే వార్డులో ఉన్న హిందూ స్మశాన వాటికను అందులో ఉన్న ఇబ్బందులను గుర్తించి వెంటనే సౌకర్యాలు ఏర్పాటు చేయవలసిందిగా వార్డు ప్రజల తరఫున కోరుతున్నామన్నారు.








## రాంగ్ రూట్లో బస్సును ఢీకొని వ్యక్తి మృతి



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలో మంగళవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. చర్ల మండల పరిధిలోని శివలింగాపురం గ్రామానికి చెందిన పోడియం కన్నయ్య చర్ల నుండి ఇంటికి వెళ్తూ భద్రాచలం నుండి చర్లకు వస్తున్న ఆర్టీసీ బస్సును అతివేగంతో రాంగ్ రూట్లో వెళ్లి ఢీ కొట్టడంతో పొడియం కన్నయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. చర్ల ఎస్ఐ నర్సిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఈనెల 30న బాలాజీ ఆలయాన్ని సందర్శించనున్న చిన్న జీయర్ స్వామి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండల కేంద్రంలోని ప్రఖ్యాతి చెందిన వైష్ణవాలయం శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ సందర్శనార్థం ఈనెల 30వ తేదీన త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి విచ్చేస్తున్నారని ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న జీయర్ స్వామి మే 30వ తేదీ సాయంత్రం 4 గంటలకు బాలాజీ ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు ప్రవచనాలు బోధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని పిలుపునిచ్చారు.

# యుగపురుషుడు స్వర్గీయ ఎన్టీఆర్ కు ఘన నివాళి




చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- తెలుగు ప్రజలు అభిమానంతో అన్నగారు అని పిలుచుకునే ప్రజా నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతిని చర్ల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ఎన్టీఆర్ అభిమానులు మంగళవారం నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ తెలుగు వారి ఖ్యాతి ఖండాలు దాటే విధంగా చాటి చెప్పిన ఎన్టీఆర్ చిరస్మరణీయులన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాలకు ఉపయుక్తమైన ఎన్నో పథకాలను



ప్రవేశపెట్టారని, పేదలకు రూ 2 లకే కిలో బియ్యం ఇచ్చారని గుర్తు చేశారు. సినీ రంగంలో కూడా వైవిధ్య భరితమైన పాత్రలు పోషించి మెప్పించారని, రాముడు కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలలో తెలుగు వారి హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయారని అన్నారు. ఎన్టీఆర్ హయాంలో పేదల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన పథకాలనే నేటి పాలకులు కొంత మార్పులతో చేపడుతున్నారన్నారు. ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు అనేది తీసుకువచ్చింది ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన పార్టీ శ్రేణులకు ఎన్టీఆర్ అభిమానులకు పాల కేంద్రం నిర్వాహకుడు మాదూరి రాజేష్ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎదారి సత్యనారాయణ, మీకోసం మేమున్నాం చైర్మన్ లయన్ నీలి ప్రకాష్, పరుచూరి ప్రకాశరావు, రేగళ్ల సుధాకర్ నల్లూరి మురళి, కాకర్ల సుందరం, బండి వేణు, గుమ్మడి హరికృష్ణ, దొడ్డ ప్రభుదాస్, పోలిన సురేష్, వేములపల్లి ప్రవీణ్, బాబి, గుంటుపల్లి నర్సింహా చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)- తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రావు 101వ జయంతి వేడుకలు సిపిఐ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకన్న ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీలకు అతీతంగా సీనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాంజీ, తాళ్లూరి మధు, పేరబోయిన నరసింహారావు, శంకర్ తాళ్లూరి మణిదీప్, డింపు , గంగాధర్ ,ముషు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**-ఎన్టీఆర్ కి భారతరత్న ప్రకటించాలి**

**- టీడీపీ నేత కనుకుంట్ల కుమార్.**

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కి భారత్ రత్న ప్రకటించాలని కొత్తగూడెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ కనుకుంట్ల కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎన్టీఆర్ 101 వ జయంతి సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గం లో



పలుచోట్ల ఎన్టీఆర్ కి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బూడిదగడ్డ లోని స్నేహలత,సంధ్యలత అన్నదా ఆశ్రమంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆశ్రమం మెంటనేన్స్ కోసం ఆర్థిక సహాయం అందించారు. అనంతరం విద్యానగర్ కాలని లో టీడీపీ నేతలు ఎన్టీఆర్ అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ చుంచుపల్లి మండలం అధ్యక్షులు మన్నేపల్లి కోటయ్య, సుజాతనగర్ టీడీపీ మండలం అధ్యక్షులు ఎండీ అక్బర్ పాషా, తెలుగు యువ నేత కిరణ్, మైనారిటీ నాయకులు ఖాజా సలీమ్, కొండాస్వామి,ప్రసాద్, మాలోత్, కిషన్, అజ్మీరా. శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠధామంపై చిన్న చూపు

**-చివరి మాజిలీలో తప్పని తిప్పలు**
**-హిందూ స్మశాన వాటికకు నిధులు లేవంటూ దాటవేత**
**-గొల్లగూడెం 16వ వార్డు స్మశాన వాటిక**
**-పనులు పూర్తి చేయడంలో అధికారుల అలసత్వం**

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గొల్లగూడెం 16వ వార్డు హిందూ స్మశాన వాటికకు పట్టిన గ్రహణం వీడేలా కనిపించడం లేదు. దేవుడు వరమిచ్చినా పూజారి అనుమతి పొందాలన్న చందంగా ఇక్కడి ప్రస్తుత పరిస్థితి అద్దంపడుతుంది. వైకుంఠదామం అభివృద్ధి పనుల్లో భాగంగా గత ప్రభుత్వం 2021లో నిధులు కెటాయించింది. అప్పటి ప్రజాప్రతినిధులు శంకుస్థాపన పూర్తి చేసినా అధికారుల, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వెరసి అబివృద్ధి పనులు పూర్తి కాకపోవడంతో దహన కార్యక్రమాలు, పిండప్రదానాలకు, స్నానాలకు, చివరికి గుక్కెడు తాగునీటికి కూడా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆరోపిస్తున్నారు.

-స్మశాన వాటిక కు నిధులు లేవంటూ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారు. కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి

హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులుకు శంకుస్థాపన పూర్తయినా, పనులు పూర్తి కావడంలేదని స్థానిక కౌన్సిలర్ తెలిపారు. సరైన



నిర్మాణం, సదుపాయాలు లేక ఐనవారిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఇక్కడికి వచ్చిన వార్డు ప్రజలు క్రిందనే కూర్చొని పిండ ప్రధానం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

ఈ విషయం పై మున్సిపల్ కమిషనర్, డి ఈ నీ అడిగినా ప్రయోజనం కలగడంలేదన్నారు. మున్సిపాలిటీలో నిధులు లేవు మేము ఇప్పుడు చేపించలేము అని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆమె తెలిపారు.

**-కలెక్టర్ గారు స్పందించండి...**

గొల్లగూడెం 16వ వార్డు స్మశాన వాటికలో కనీస




వసతులైన టాయిలెట్స్, స్నానాలు చేయడానికి మంచినీటి సౌలభ్యం, పిండ ప్రదానం చేయడానికి సరైన ఏర్పాటు కూడా లేకుండా చుట్టుపక్కల ఉన్న వార్డు ప్రజలు దిక్కుతోచని స్థితిలో దాహన సంస్కారాలు చేసి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి 16వ వార్డులో ఉన్న హిందూ స్మశాన వాటికను, అందులో ఉన్న ఇబ్బందులను గుర్తించి తక్షణమే కేటాయించిన నిధులు విడుదల చేసి సౌకర్యాలు కల్పించాలని వార్డు ప్రజల కోరుచున్నారు.

## గుడుంబా అమ్మిన కొన్న కేసులు తప్పవు

**- గుడుంబా స్థావరాలపై దాడులు**
**- గుడుంబాన్ని ధ్వంసం చేసిన అధికారులు**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-పినపాక మండలం దుగినేపల్లి గ్రామ పరిధిలో ప్రోహిబిషన్ , ఎక్సైజ్ మణుగూరు , ఏడుల్ల బయ్యారం పోలీస్ శాఖ వారితో కలిసి గుడుంబా తయారుచేస్తున్న ప్రదేశాలు గుర్తించి దాడులు నిర్వహించారు. ఆ దాడులలో 700 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, గుడుంబా కాస్తున్న మలోత్ బుజ్జి అనే మహిళను అదుపులోకి తీసుకొన్నారు. ఆమె వద్ద నుండి 5 లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకున్నారు. సదరు మహిళను విచారించగా తను పోలిశెట్టి నాగమణి అనే మహిళ నుండి గుడుంబా తయారీకి అవసరమయిన బెల్లం, పటికను కొనుగోలు చేశానని తెలిపగా బెల్లం పటిక అమ్ముతున్న సదరు మహిళపై కూడా కేసు నమోదు చేశారు. అనంతరం గ్రామంలో గుడుంబా వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. గుడుంబా తయారు చేసిన, అమ్మకం జరిపిన లేదా గుడుంబా తయారీకి అవసరమైన బెల్లం , పటిక విక్రయించిన వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని, బైండోవర్ కేసులను ఉల్లంఘించిన వారిపై లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై కిషోర్ బాబు, ఈ. బయ్యారం ఎస్సై వెంకటప్పయ్య , సిబ్బంది పాల్గొన్నారు.

## పర్సా సత్యనారాయణ శత జయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి.

**-మంద నరసింహారావు**

కొత్తగూడెంసింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- స్వాతంత్ర సమరయోధులు, కార్మిక ఉద్యమ నిర్మాత అమర జీవి పర్సా సత్య నారాయణ శత జయంతి సందర్భంగా స్మారక సదస్సు మే 31, జూన్ 1 తేదీన కొత్తగూడెం క్లబ్లో నిర్వహించబడుతుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు. పివికె గనిలో కొత్తగూడెం బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ అధ్యక్షతనతో ఏర్పాటుచేసిన పిట్ మీటింగ్లో నరసింహారావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అవసరం లేని కార్మిక ఉద్యమ నిర్మాత, స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ సాయుధ రైతంగా పోరాట నాయకుడు, పాల్వంచ మాజీ శాసనసభ్యులు పర్స సత్యనారాయణ అని కొనియాడారు. వెట్టి చాకిరి , నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజల విముక్తికై సాగిన సాయుధ పోరాటంలో 6 సంవత్సరాలు జైలు జీవితం గడిపిన నేత, సింగరేణి కార్మిక సంఘాన్ని స్థాపించి కార్మిక హక్కులకై పోరాడిన యోధుడు ప్రజా ప్రతినిధిగా పీడిత ప్రజల గొంతుకై చట్టసభల్లో ప్రజావాణి వినిపించిన ఆదర్శ ప్రజా ప్రతినిధి అని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి మాట్లాడుతూ సిఐటియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడిగా సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులు శ్రామిక మహిళలు స్కీం వర్కర్ల హక్కుల కోసం సమరశీల పోరాటాలకు నాయకత్వం వహించారని అన్నారు. కార్మిక కర్షక ఐక్యత కోసం ఐక్య కార్మిక పోరాటాల నిర్వహణకు విశేషమైన కృషి చేశారన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఐటియు అధ్యక్షులు కాగా 32 సంవత్సరాల పాటు కార్మిక వర్గానికి సేవలు అందించారని అన్నారు. అనేక ప్రభుత్వ నిర్బంధాలను ఎదుర్కొన్నారని సింగరేణిలో సాధారణ కార్మికుడి నుండి ఆదర్శవంతమైన కార్మిక నాయకుడిగా ప్రజా ప్రతినిధిగా ప్రజల పక్షాన నిలిచిన కమ్యూనిస్టు నాయకుడిగా పర్సా జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకమైనదని ఆచరణీయమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో గడల నరసింహారావు, భూక్య రమేష్ , కూరపాటి సమ్మయ్య , ఎలగుండ రఘు, ఎస్ సమ్మయ్య, ఎస్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్నా కేటుగాళ్ళు

**-సుమారు రూ 4 కోట్ల ను కాజేసిన ముఠా**
**-పోలిసుల అదుపులో నిందితులు**
**-చుంచుపల్లి పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- నిరుద్యోగుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఉద్యోగాలు ఇప్పిస్తానని సుమారు రూ 4 కోట్లను వసూలు చేసి కాజేసిన కేటుగాళ్ళ ను మంగళవారం చుంచుపల్లి పోలీసులు అరెస్టు చేసారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రూప్ 2, సింగరేణి సంస్థ, ఇతర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి, ఉద్యోగులను బదిలీ చేపిస్తామని మాయమాటలు చెప్పి అమాయకుల వద్ద నుండి డబ్బులు వసూలు చేసిన ముఠాని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వరంగల్ రంగశాయి పేట కు చెందిన దాసు హరికిషన్ అనే వ్యక్తి హైదరాబాద్ లోని ఎర్రమంజిల్ ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ లో డిఈ గా పని చేస్తున్నానని నమ్మించి నిరుద్యోగుల్ని మోసం చేసాడని తెలిపారు. ప్రధమ నిందితుడైన హరికిషన్ తన కుటుంబ సభ్యులు కలిసి తమకి గతంలో రైస్ పుల్లింగ్ ముఠాతో తిరిగినప్పుడు పరిచయం అయిన రుహత్ బేగ్,భీమవరం శ్రీనివాస్ తో కలిసి అమాయకుల నుంచి సుమారు రూ4 కోట్లు వసూలు చేసినట్టు చుంచుపల్లి పోలీసుల విచారణలో తేలింది. నిందితులు చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండా వినోద్ కుమార్ ఇంట్లో తలదాచుకున్నట్టు సమాచారం అందగానే వారిని చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్ తన సిబ్బందితో కలిసి వెళ్లి అదుపులోకి తీసుకోవడం జరిగిందని సీఐ రాయల వెంకటేశ్వర్లు వెల్లడించారు. హరికిషన్ దాసు హైదరాబాద్లో నివాసముంటూ గ్రూప్ 2,గ్రూప్ 1 ఉద్యోగాలు,సింగరేణితో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులకు ట్రాన్స్ఫర్ చేపిస్తామంటూ ఆశ చూపించారన్నారు. వీరికి పలువురు మధ్యవర్తులగా వ్యవహారించారు. ఇలా ఒకరికి తెలియకుండా ఒకరి నుంచి దాదాపు తెలంగాణ రాష్ట్రంలోని సుమారు 60 మంది భాధితుల నుంచి సుమారు రూ.4 కోట్ల వరకు వసూలు చేశారు. ఉద్యోగాలు రాకపోవడం, డబ్బులు తీసుకున్న తర్వాత నిందితుడి నుండి సమాధానం లేకపోవడంతో బాధితులు చుంచుపల్లి పోలీసుల్ని ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ జరిపి నిందితులుని మరికొంత మందిని మోసం చేసి డబ్బులు వసూలు చేయడానికి కొత్తగూడెంలోని గుండా వినోద్ కుమార్ ఇంట్లో రామాంజనేయ కాలనీలో ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు బృందాలుగా వెళ్లి హరికిషన్ దాసుతో పాటు అతనికి సహకరించిన గుండా వినోద్ కుమార్,హర్ష దాసు,చిరుమర్తి సంజయ్ లని అదుపులోకి తీసుకోవడం జరిగిందని సీఐ తెలిపారు. నిందితులలో ఏ వన్ గా వరంగల్ రంగశాయి పేట కు చెందిన దాసు హరికిషన్, చుంచుపల్లి మంజనేయ కాలనీకి చెందిన గుండా వినోద్ కుమార్, వరంగల్ రంగశాయి పేట కు చెందిన దాసు హర్ష, వరంగల్ కు చెందిన చిరుమర్తి సంజయ్ ఉన్నట్లు తెలిపారు. వీరికి సహకరించిన మరికొంతమంది మంది నిందితులపై కూడా తదుపరి విచారణ తర్వాత కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ నేరంలో వారి కుటుంబ సభ్యుల ప్రమేయంపై విచారణ జరుగుతుందన్నారు. సులువుగా డబ్బులు సంపాదించడానికి మోసాలకు పాల్పడుతున్నట్లు నిందితులు అంగీకరించారని తెలిపారు. గతంలో కూడా పలు నేరాలకు పాల్పడటంతో నిందితుడిపై కఠిన చర్యలకు పోలీసులు ఉపక్రమిస్తున్నారు. ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే సంభంధిత పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని తెలిపారు. ఉద్యోగాల పేరుతో మోసం చేసే వ్యక్తులను నమ్మి మోసపోవద్దని,నిరుద్యోగుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని చాలామంది కేటుగాళ్లు వారిని మోసం చేయడానికి సమాజంలో తిరుగుతున్నారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యోగాల పేరుతో అమాయకులను మోసం చేసిన మోసగాళ్లను అరెస్టు చేసిన చుంచుపల్లి పోలీసులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.